Reg. No. 1118

విడిపత్రిక అణ్ణన్నర.

# ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, FRIDAY, 14-7-1944 No 90

యునైటెడ్ కమర్షియల్ డైమండ్ వర్క్స్.
ప్యాక్టరీ మధురరోడు తిరుచినాపల్లి
కార్యాలయము 129. పెద్దబజారు తిరుచినాపల్లి.
పంచా క్వాలిటీ వజ్రములు
అన్నివూళ్లలో నరాబువ్యాపారులవద్ద దొరకును
M.R.R. శ్రీరాములు శెట్టి, M.S. కృష్ణమూర్తి శెట్టి, N. అదినారాయణ శెట్టి, N. రంగరాజులు నాయుడు.

కోప్రాన్ తులసి వస్తువులు తుమ్మ రసాయనద్రవ్యాలు మిళితమైవున్నాయి
కోప్రాన్ పెద్దపైజు రు. 2-2-0
కోప్రాన్ మీడియంపైజు రు. 1-2-0
టెంపర్ కం రు. 1-2-0
కోప్రాన్ తెల్లపు రు. 1-2-0
మద్రాసు డిస్ట్రిబ్యూటర్లు: ఓరియంటల్ మర్కంటైల్ ఏజన్సీ, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు.
ప్రతిళావనూ దొరకుతుంది.

# యుద్ధ నిర్వహణంలో భారతీయ సహకారానికి గాంధిజీ కొత్త షరతులు



## సివిల్ పరిపాలనాధికార బాధ్యతగల జాతీయప్రభుత్వమేర్పడితే చాలు

### '1942 కథా కలాపమునే పునశ్చరణ చేయడం నా సంకల్పం గాదు'

1. కాంగ్రెసు వర్కింగు కమిటీతో సంప్రతించకుండా గాంధిమహాత్ముడు ఏమీ చేయలేదు.
2. వైస్రాయినికలిసికొని మాట్లాడే యెడల, మిత్రరాజ్యాల యుద్ధ విజయ ప్రయత్నములకు తోడ్పడు నిమిత్తమే మాట్లాడ దలచితిని గాని యుద్ధప్రయత్నములను నిరోధించుటకు కాదు.
3. సత్యాగ్రహము చేయవలెననే సంకల్పము ఏమిన్ని లేదు. 1942 సం॥లో జరిగిన కథా

**పరిష్కారానికి గాంధిజీ సూచనలు**

కలాపమునే పునశ్చరణ చేయడం నా సంకల్పం కాదు.
4. గత రెండుసంవత్సరములలోను ప్రపంచం చాలా మార్పు చెందినది. కనుక పరిస్థితులను తిరిగి తాజాగా పరిశీలించవలసి యున్నది.
5. సివిలు పరిపాలనాధికార బాధ్యత పూర్తిగా వహించిన జాతీయ ప్రభుత్వవర్గ మేర్పడితే చాలును. దానితో నేను తృప్తి చెందగలను.
6. అట్టిజాతీయప్రభుత్వవర్గ మేర్పడినట్లయితే, అందులో కాంగ్రెసు పాల్గొనవలె నని నేను కాంగ్రెసును ఉద్బోధించెదను.
7. భారతదేశానికి స్వపరిపాలనాధికారము వాగ్దానం చేయబడిన యెడల కాంగ్రెసుమహాసభకు ఉపదేశకుడవై వ్యవహరించుట విరమించెదను.

## న్యూస్‌క్రానికల్ పత్రికా విలేఖరితో గాంధిజీ ఇంటర్వ్యూ పూర్తిపాఠం

పంచగని, జూలై 12:— గాంధిమహాత్ముడు నేటిరాత్రి పంచగనినుండి రెండు ప్రకటనలు చేసెను.

పత్రికాప్రతినిధులకు యీ రెండు స్వీయాభిప్రాయ ప్రకటనలను గాంధిమహాత్ముడు అందజేయుచు ఇట్లు తెలియజేసెను.

ఒక ఆంగ్లేయ పత్రికారచయితతో జరిగిన చర్చ సందర్భములో వ్రాసికొనబడిన అంశములు యీ రెండు ప్రకటనలుగా తయారుచేయబడినవి ఈఆంగ్లేయ పత్రికా రచయిత నాతో జరిపిన సంభాషణ సందర్భ విశేషములు తనకు ఎటువంటి భావములను కలుగజేసెనో ఢిల్లీలోని వైస్రాయికి నివేదించిన పిమ్మట నా మొదటి అభిప్రాయ ప్రకటన పత్రికలో ప్రకటింపబడవలెను.

గాంధిమహాత్ముని ప్రస్తుతచిత్త ప్రవృత్తి ఏ విధంగా ఉన్నదో గ్రహింపగోరుచున్నటువంటి వారితో చర్చించుటకు వీలైన కొన్నివిషయములును, సంభాషణ వళాత్తుగా వెల్లడించిన అంశములును అ పత్రికా రచయితకు అందజేయబడెను.

### ఈ అభిప్రాయ ప్రకటనకు సందర్భావకాశము

ఈ అభిప్రాయ ప్రకటనలకుగల సందర్భావకాశములను వివరించుచు ఉపోద్ఘాతంగా యీ క్రింది వాక్యములను వ్రాయుటకు గాంధిమహాత్ముడే సమ్మతించెను.

గాంధిమహాత్మునితో ఆంగ్లేయ పత్రికా ప్రతినిధి సంభాషించినప్పుడు యీ ఉపోద్ఘాతము యీ క్రింది రీతిగా వివరింపబడెను.

నేను గాంధిమహాత్ముని జూలై 4 తేదీని పంచగనిలో సందర్శించితిని. "భారతదేశ రాజకీయ ప్రతిష్టంభనమును పరిష్కరించుటకై మా పత్రికా సంపాదకుడు తోడ్పడుటకుచాలా కుతూహలంతో ఉన్నాడు. అందుకొరకై ఢిల్లీకి వెళ్లియుంటిని కాని, అక్కడ ఆశాభంగం కలిగింది. మీరుకూడా మాకు ఆశాభంగము కలుగజేయరని తలంచెదను. మహాత్ముల్ని నేనిట్లు ప్రశ్నించితిని:— మీరు వైస్రాయిని సందర్శించి రనుకోండి. అప్పుడు మీరు వైస్రాయితో ఏమని చెప్పెదరు?

మహాత్ముడు వెంటనే యిట్లు బదులు చెప్పెను:—

"మిత్రమండలి యుద్ధ విజయమునకు సహాయంచేసేనిమిత్తమై మాటలాడుటకే మీ సందర్శనం కోరితిని. మీయుద్ధకృషికి ఆటంకములు కల్పించుటకు కాదు. కాని, నేను కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులతో మాట్లాడకుండా ఏమీ చెయ్యలేను. ఎందుచేతననగా, ఆగస్టు తీర్మానము ప్రకారముగా వారు నాకిచ్చిన ఉద్యమాధికారము నేను ఖైదుచేయబడుటవల్ల అంతరించిపోయినది నేను విడుదలయినటవల్ల యీ అధికారము తిరిగి నాకు పునరుద్ధరణ కాలేదు. నా స్వకీయాభిప్రాయములను తెలిసికొనుట మీ ప్రస్తుతప్రసక్తి కాదు. నేను కాంగ్రెసు సభతరపున వ్యవహరించెడి ప్రతినిధిగా మాట్లాడినయెడల, నా అభిప్రాయములను గ్రహించుటలో మీ ఆసక్తి ఉంటుంది.

అప్పుడు నేను వారి మాటకు అడ్డువచ్చి యిలా ప్రశ్నించాను. "మీ మాటను దేశములో ని ప్రజా సామాన్యం శిరసావహించుచున్నది గనుక, మీయొక్క స్వీయమనోగతభావములను తెలిసికోవలెనని వైస్రాయయన్నా ప్రతివారు నూ కుతూహలాయత్తచిత్తులై యున్నారు"

అందుకు మహాత్ముడిట్లు బదులు చెప్పెను:—"నేను ప్రజాస్వామ్యవాదిని. కాంగ్రెసు సంస్థను వృద్ధిలోనికి తెచ్చుటకై నేను కూడా పాటుపడినాను కనుక ప్రజలలో నాకుగల పలుకుబడిని యీసంస్థ యొక్క అభివృద్ధికొరకే వినియోగిస్తాను"

తిరిగి నేను ఆయనమాటను అడ్డు తగిలి యిట్లా అన్నాను:—"కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులతో మాట్లాడుటకై మీకు వైస్రాయి అనుమతి నాసంగుటకు పూర్వం, ఆ వర్కింగు కమిటీ సభ్యులను మీరు ఏ విధంగా ఉద్బోధించగలరో ముందు గా తెలిసికోవలెనని వైస్రాయి కోరుచున్నాడు."

అందుకు మహాత్ముడిట్లనెను:- "పూర్వచరిత్ర పునరావృత్తి కాజాలదు. 1942 సం॥లో ఉన్న సందర్భపరిస్థితులు నేడు లేవు గత రెండుసంవత్సరములలోను ప్రపంచం చాలా మార్పు చెందింది. కాబట్టి ప్రస్తుతపరిస్థితులను తాజాగా ఇప్పుడు పరిశీలించవలసియున్నది. నేను విడుదలమైరచ్చిన పిమ్మట నాకు కలిగిన నూతనవిషయ పరిజ్ఞానమును కాంగ్రెసువర్కింగుకమిటీ ఏ విధంగా హర్షించునో హర్షించదో చూచవలసి యున్నది. 1942 సం॥లో గవర్నమెంటువారు ఎక్కడ వ్యవహార క్రమమును త్రెంపివేసినో. అక్కడినుంచి నేను అనంతర విషయ పరిశీలన సాగించవలసి యున్నది. ప్రభుత్వముతో రాయబారములు జరుపవలెనని ప్రప్రథమంగా నేను ప్రయత్నించాను. నా ప్రయత్నము విఫలమైన సందర్భంలో అవసరమైనచో సత్యాగ్రహము చేయుదునని నేను చెప్పియుంటిని. నేను వైస్రాయితో కొన్ని విషయములు విన్నవింపవలంచియున్నాను. కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యుల అభిప్రాయములను గ్రహించినప్పుడే నేను వైస్రాయితో మాట్లాడగల్గుదును. మాలో మేము అనుకొనేది ఏ మిటంటే, వైస్రాయికి స్వయంగా మనస్సులో ఏమేమి సంకల్పాలున్నప్పటికీ, రాజకీయరంగములో ఆయనకు స్వతంత్ర వ్యవహారాధికారం లేదు. బ్రిటిషుప్రధానియగు చర్చిలుకు సమాధాన పద్ధతి యొకమాత్రమూ గిట్టదు. ఆయనను గూర్చిన వార్తలు నిజమైతే, నన్ను పూర్తిగా అణగద్రొక్కవలెనని ఆయన సంకల్పించియున్నాడు. ఆ విషయం అబద్ధమని ఆయన యెన్నడూ ఖండించలేదు కాని, అందులోనామట్టుకు శోభస్కరమైన విషయమున్నూ, ఆయన మట్టుకు శోచనీయమైన విషయమున్నూ ఏమిటంటే సత్యాగ్రహిని సంహరించడం ఎవరికీ సాధ్యంకాదు. ఎందుచేతననగా సత్యాగ్రహి తనకు తానే తన దేహమును ఆహుతి చేస్తాడు. ఇందువల్ల అతని ఆత్మ నిర్బంధవిమోచన పొందుతుంది.

2 వ పేజీ చూడుడు

## అవకాశం జారవిడచుకోరాదు

లండను, జూలై 11: గాంధీజీ ప్రకటనపై న్యూస్‌క్రానికల్ ఇల్లా వ్రాస్తోంది. గాంధీగారు చెప్పింది చాలా ముఖ్యమైంది క్రిప్సుసూచనలకిని చాలాదగ్గరగానే వున్నాయి. తప్పకుండా ఇది గమనించతగిన పురోగమనమే. ఎంతదగ్గర సన్నిహితంగా వున్నాయంటే ఈ అవకాశాన్ని ఎంతమాత్రం జారవిడవరాదు. అయితే కులసమస్య మరీకంటగైమై పోయింది. కాని ఇది పరిష్కారం కావటం బ్రిటనుకు ఇండియాకుగూడ క్షేమప్రదం. భారత ప్రభుత్వం పరిష్కారానికి తమశాయశక్తుల కృషి చెయ్యాలి. ప్రతిష్టంభనకు గాంధీజీ దారిచూపించాడు. దీనితో భారత మనోరథం ఈ దేశమహూర్తం వచ్చింది

## 'రాజకీయ ధురంధరత్వం వెల్లడి అవుతున్నది'

### గాంధి ప్రకటనపై కోల్ వ్యాఖ్య

లండను, జూలై 12: ఇటీవలి గాంధి ప్రకటన ఆయన రాజకీయ ధురంధరత్వమును వెల్లడిస్తున్నదని పార్లమెంటు సభ్యుడు కోల్ ప్రకటిస్తున్నాడు. ఇది, దిన్నాన కూడదీనుకుని, 'క్విట్ ఇండియా' పాలసీ పునర్విజృంభణకు, ప్రాతిపదిక కొరుగదా? అని ప్రభుత్వవర్గములలో కొన్నింట ఒక సందేహం కల్గు.

## ఓర్నీనదిపై శత్రువు ఎదురుదాడులు

### సెయింట్ లో వద్ద యుద్ధప్రజ్వలన: జర్మన్ దళాల తీవ్ర ప్రతిఘటన

లండన్, జూలై 12: ఓర్నీనదిపైగా సాగుతున్న బ్రిటిష్ కెనడియన్ సేనల విజృంభణ ఉధృతాన్ని అరికట్టడానికి జర్మన్ సేనాని మార్షల్ రోమెల్ విశ్వప్రయత్నం చేస్తున్నాడు. తనవున్నటాంకుబలంలో విశేషభాగాన్ని ప్రయోగించి ఓడాన్, ఓర్నీ నదులమధ్యవున్న బ్రిటిష్ కీలకస్థానాలపై వరసవరసగా రోమెల్ అనేక దాడులు సాగించాడనీ, ఐతే ప్రతిదాడినీ మిత్రసేనలు తరిమివేసి జర్మనులపు అధికనష్టాన్ని కలిగించినవనీ 'సుప్రీమ్' కార్యాలయంలోని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి తెలియజేస్తున్నాడు. 112-వ నంబరు కొండనుంచి బ్రిటిష్‌సేనలు నిన్న తరిమివేయబడినప్పటికీ, తిరిగి నిన్న వశపరుచుకో గలిగినవి. ఈ కొండ ఎవరి ఆధీనంలోవుంటే, ఇక్కడి ఓర్నీనదీప్రాంతం వారి అదీనంలో వుంటుంది. కేన్‌కు ఆగ్నేయదిశగా మైళ్లకొలది విస్తీర్ణంగల చెద్దమైదానం వున్నది. ఉభయపక్షాలమధ్య టాంకుయుద్ధానికి ఇది అతి అనువైనస్థలం. కేన్‌పు దక్షిణంగావున్న స్థానాలను కోల్పోయినట్లయితే, మహాప్రవాహం మాదిరిగా మిత్రటాంకుదళాలు, కవచదళాలు వచ్చి మీదపడదంతర్థమనేవిషయం రోమెల్‌కు తెలుసు. వాటిని అరికట్టడానికి జర్మనులపు సాధ్యపడకపోవచ్చు. అంచేతనే రనరక్షణలో ఎక్కడా ఒకచోటకూడా లోటులేకుండా రోమెల్ చూచుకుంటున్నాడు. ఓర్నీనదితూర్పు ఒడ్డునవున్న ఫాబోర్గ్ డీవాసెల్లీకి ఆవలగా మిత్రసేనలను తరిమివేయాలనికూడా యత్నించాడు.

లూహాయే రంగంలో అమెరికన్ సేనల ధాటికి తట్టుకోలేక లెస్సేదిశగా జర్మనులు తిరోగమిస్తున్న సూచనలు కనిపిస్తున్నవి.

లూహాయేకు దక్షిణంగా మిత్రపురోగమనాన్ని అరికట్టాలనే స్థిరసంకల్పంతూడా జర్మనులలో కనిపిస్తున్నది. లూహాయేకు ఆగ్నేయదిశగా ఆగ్నేయంగా గెర్వీలేవద్ద వున్న కొండ ఇప్పటికీ జర్మనుల కిందనే వున్నది. కౌరెంటాన్ పెరీర్స్ రస్తాపైగా అమెరికనులు వాయవ్యంగా ఒకమైలుపురోగమించి తమ వ్యూహాన్ని బలపరచుకున్నారు.

కౌరెంటాన్-లూహాయే రస్తాపైఫోర్స్ బాపీగ్రామాల సమీపంలో వున్న ఆమెరికనుసేనలతో సంధింపు జేయడానికి ఇది తొలి కృషి. ఈ సంధింపు సమకూడితే, లెస్సేకు, ఉత్తరంగావున్న జర్మనుసేనలకు ప్రమాదం ఏర్పడుతుంది.

## పంచగనిలో గాంధీజీ

పంచగని, జూలై 12:—గాంధీజీ పంచగనివచ్చి రెండువారాలైంది. గాలి, ఈదురుగాలి అవటంవల్ల కొంచెంపశిశం పట్టింది. అయినా రక్తక్షీణత కొంతతగ్గింది. ఏమైనా గాంధీజీ బాగానే కోలుకున్నాడు. ఇంకా ఎన్నాళ్లువుండాలి అనేమాట డాక్టర్ల నిర్ణయంపై ఆధారపడివుంటుంది. డా॥ రాయ్‌గారికి నివేదికలు వెడుతున్నాయి. ఆయన సలహాలు వస్తున్నాయి. బాపూజీకి బాగా విశ్రాంతి కావాలి. ఈలోపున దీర్ఘమైన చర్చలు తట్టుకోలేడు.

### పత్రికా సంపాదకులకు మహాత్ముని సమాధానం

భారతరాజకీయ పరిస్థితుల గూర్చి న్యూస్ క్రానికలు పత్రికా ప్రతినిధి గిల్డరుగారికి తన అభిప్రాయములను తెలిపిన విషయమై పూర్వోత్తరములను వివరిస్తు పత్రికా సంపాదకుల నుద్దేశించి గాంధి మహాత్ముడు యీ క్రింది ప్రకటన గావించిరి:—

న్యూస్ క్రానికలు పత్రికా ప్రతినిధి గిల్డరుగారు నన్ను సందర్శించి కేవలం పత్రికా ప్రతినిధిగ తాను మాట్లాడుటలేదనియు భారతదేశంలో ఏర్పడిన రాజకీయ ప్రతిష్టంభన అంతమొందవలెనని ఆశించు వ్యక్తివలె మాట్లాడుచుంటేననియు చెప్పెను. అందుపై నేను మూడుదినముల పర్యంతం మొత్తంమీద మూడుగంటలకాలం వారితో సంభాషణలు జరిపి నా మనస్సులోనున్న భావాలనన్నిటిని వివరించితిని. తక్షణమే ఢిల్లీకివెళ్లి రాజప్రతినిధికి నా అభిప్రాయములను తెలియజెప్పుట అతని ప్రథమ కర్తవ్యమని హెచ్చరించితిని. నేనే స్వయంగా రాజప్రతినిధిని చూచు ప్రయత్నం విఫలమైనందున వీరి ద్వారా నా ఉద్దేశం సాధింపవెంచితిని. నా అభిప్రాయాలనుపూర్తిగకాని సంగ్రహంగా కాని నా అనుమతిలేనిదే ప్రకటింపకూడదని స్పష్టంగ వారికి చెప్పితిని. నా అభిప్రాయములను నేను ప్రకటింప తలచిన ఒకటే పర్యాయం భారతదేశానికంతా తెలియునట్లు ప్రకటించుట సరియగుపద్ధతియని నేను తలచితిని. అయితే నేనుతలచిన విధంగ కాక గిల్డరుగారు తన పత్రికకు ఈ వివరాలను ప్రకటనార్థమై పంపిరి. ఈ విధంగ సమయంకాని సమయంలో ఈ ప్రకటనలు జరగడంచేత నా ఆలోచనలు సరితప్పిన గుండువలె నిస్సారమైపోయినవి.

దురుద్దేశంతో గిల్డరుగారు ఇట్లు ప్రవర్తించిరని నేను చెప్పుటలేదు. కాని వారు నామాటలను పాటించియుండిన కార్యసాఫల్యానికి అధికంగ తోడ్పడియుండెడివారని నేను తలచుచున్నాను. గిల్డరుగారు ప్రకటించిన సంగ్రహంలో కొన్ని ముఖ్యమైన పొరపాట్లున్నవి. నా 50 సంవత్సరముల ప్రజాహిత జీవితంబట్టి నా అభిప్రాయములు వ్యాఖ్యాం చేయుటకును సంగ్రహంచేయుటకు అనువైనవిగ యుండవని నేను గ్రహింపగలిగితిని.

1897 వ సంవత్సరంలో దక్షిణాఫ్రికాలో అన్నిశక్తులు నాపు ప్రతికూలంగ యుండెను. అంతకు ముందటి సంవత్సరం నేను భారతదేశంలో అగ్నిప్రతిష్ఠపంచిపెట్టిన ఒక కరపత్రములోని అంశాలను సంగ్రహంగ రూటరు తంతివారా పంపెను. ఆ సంగ్రహంలో నా అభిప్రాయాలు తారుమారుగ వివరింపబడెను. తత్ఫలితంగ నేను దక్షిణాఫ్రికాలో ఆగ్రహావరపశులైన ప్రజలచే హింసింపబడి ఏదో ఒక విధంగ ప్రాణంతో బయటబడితిని. రూటరు పంపిన సంగ్రహం సరైనదికాదని నేను రుజువుచేయ వలసివచ్చెను. ఈ సందర్భంలో గిల్డరుగారు పంపిన సంగ్రహం ఫలితంగ అట్టి విపరీత పరిణామాలు ఏర్పడకపోవచ్చును.

## నాయకులవిడుదలచేయాలి

### రాజప్రతినిధికి సర్ సప్రూ సలహా

### లార్డ్ వేవెల్, సర్ సప్రూ ఉత్తరప్రత్యుత్తరాలు

అలహాబాదు, జూలై 11: హైదరాబాదులో జరుగు న్యాయవాదుల సభకు సర్. తేజబహద్దూర్ సప్రూగారు అధ్యక్షత వహించెదరు. జూలై 15 తేదీనవారు ఆగ్రాకు బయలుదేరి వెళ్లుచున్నారు. అచ్చటినుండి పూణా పనిమీద హైదరాబాదు వెళ్లెదరు.

గాంధిమహాత్మునివద్దనుండి ఉత్తరము వచ్చిన తరువాత వారితో మాట్లాడు సమయమును సర్. సప్రూగారు నిర్ణయించుకొనెదరని తెలియుచున్నది.

గాంధిమహాత్మునికిని తనకును మధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరములను రాజప్రతినిధి సర్. తేజబహదూర్ సప్రూగారికందజేసినదనియు, అప్పటినుండియు సప్రూ వారిలు ప్రభువులమధ్య రాజకీయ విషయములను గూర్చి దీర్ఘమగు ఉత్తర ప్రత్యుత్తరములు జరుగుచున్నవనియు తెలియుచున్నది. ఈ లేఖల స్వరూప స్వభావములను తెలుపుట సాధ్యముకాదు. ఐనప్పటికి సర్. తేజబహద్దూర్ సప్రూగారు రాజప్రతినిధికి నిర్మాణాత్మకమగు కొన్ని సూచనలు గావించినదనియు ముఖ్యముగా, కాంగ్రెసు నాయకులను విడుదల చేయవలెననియు, సప్రూగారికి సన్నిహితులను వర్గములవారు సూచించుచున్నారు.

గాంధి-రాజప్రతినిధి లేఖలలో ప్రకటితమైన వైఖరినే యింకను రాజప్రతినిధి అవలంబించునున్నదనియు, ఆయన వైఖరిలో యెట్టి మార్పు లేదనియు తెలియుచున్నది. అ. ప్రె.

## పంచగనివద్ద రోడ్డుకు ఆటంకము

### డా॥ ఖాన్ సాహెబు నడిచివెళ్లెను

పంచగని, జూలై 12: పర్వతము మీదినుండి ఒక గొప్ప గండశిల సేలగూలి పంచగనికి 5 మైళ్ల దూరమున నున్న యినుకుపాటి కనమగోడ్డుకు అడ్డుగా పడుట చేత రెండు బస్సులనిండుగా నున్న ప్రయాణికులు కొన్ని గంటలపాటు ఆగిపోవలసివచ్చెను. సరిహద్దూ ప్రధాని డా॥ ఖాన్ సాహెబుగారు ఒక బస్సులో ప్రయాణము చేయుచుండిరి.

గండశిల సేలదొర్లడగానే ఈ రెండు బస్సులకు ముందున్న ఆర్. ఏ ఎఫ్. లారీ ఆగెను ఈ లారీలోని వారును, బస్సులయందలి ప్రయాణికులలో కొందరును త్వరితగతిని పంచగనీపల్లి కొన్నిమైళ్ల దూరమున నున్న ఆర్. ఏ. ఎఫ్. స్టేషను నందలి వారితో మాట్లాడిరి. ఆగిపోయిన ప్రయాణికుల సహాయార్థము లారీలను పంపి, వారి నందరిని తమతమ గమ్యస్థానములకు చేర్చిరి. డాక్టరు ఖాన్ సాహెబుగారును, ఇంకొక ఒకరిద్దరును తమ గమ్యస్థానములకు నడిచి వెళ్లిరి. అ. ప్రె.

## చేపూ ప్రాంతంలో గొప్ప యుద్ధం

### జపానుసేనల పరాజయం

న్యూఢిల్లీ, జూలై 12: ఉక్రులుకు నైరుతిగనున్న చేపూగ్రామ ప్రాంతాన కడచిన రెండు దినములు ఘోరమగు యుద్ధం జరిగినట్లు ఆగ్నేయ ఆసియాసైనిక కేంద్రాన్నుండి వెలువడిన ప్రకటన తెలుపుచున్నది. ఇచ్చట 600 మంది జపాను సైనికులు ముందుకు వొచ్చుకొని పోవప్రయత్నించిరనియు, రెండు దినములు యుద్ధము జరిగినదనియు తుదకు శత్రువు ఈప్రాంతంనుండి వెనుకకు నెట్టబడెనియు ఉభయపక్షాలకు నష్టం అధికంగ యుండెననియు ప్రకటింపబడినది. ఉక్రులనుండి దక్షిణంగాను, నైరుతిదిక్కుగాను తప్పించుకొని పోవుటకు శత్రువుకు మార్గంలేదు.

బిమనపూరు ప్రాంతంలో సిల్చారుకు పశ్చిమంగ పోవు రోడులో 26 వ మైలు రాయివరకు శత్రుసేనలు నిశ్శేషమొనర్పబడినవి.

ఉత్తర బర్మాలో కమెయింగు మోగాంగు రోడులో శత్రు సందలవం లేకుండ చేయబడినది. మైనాసేనలు మోగానొకు 8 మైళ్లు పశ్చిమంగ వున్న పియింతకు స్వాధీనపరచుకొనినది. మిటికియా నాకు దక్షిణంగ చైనాసేనలకు కొంత విజయం కలిగినది.

## మూడో యుద్ధం రాకుండా వుండాలంటే—

ఓహియో, జూలై 12: మూడో యుద్ధం రాకుండా వుండాలంటే అంతర్జాతీయ రక్షకభటదళం అవసరమని రూజ్‌వెల్టు సతీ ఇక్కడ యూంటియాచ్ కాలేజిలో మాట్లాడుతూ చెప్పింది.

## సరిహద్దుగాంధి ఆరోగ్యం

పెషావరు, జూలై 12: డా॥ ఖాన్ సాహెబుగారికి యిటీవల కొన్నాళ్లు జ్వరము తగిలెను. ఇప్పుడు జ్వరము తగ్గినదనియు ఆయన ఆరోగ్యము యిదివరకుంటె అభివృద్ధి నొందనియు తెలియుచున్నది. (ఆ. ప్రె)

## జర్మను సరిహద్దులకు 50 మైళ్లలో రష్యాసేనలు

### బాల్టికుసముద్రంవైపు త్వరితగతిని పురోగమనం

మాస్కో, జూలై 12:— తూర్పుప్రషియా సరిహద్దులకు దాదాపు 50 మైళ్లదూరంలో సోవియటుసేనలు న్నవనియు, రష్యను ఫిరంగుల ప్రేలుడు ధ్వని జర్మనీలోని ప్రజలకు వినపడుచున్నదనియు రూటరు ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నాడు. వివిధ మార్గములనుండి ముందుకు చొచ్చుకొని వచ్చుచున్న రష్యాసేనల పురోగమనపు వేగం, ఫ్రాన్సుపై రష్యాదండయాత్రల సమయమున జర్మనుసేనల పురోగమన వేగంకన్న హెచ్చుగ వున్నదనియు, ఇదేవిధంగ ఈసేనలు ముందుకు నడచిన ఒకవారం దినములలో లీగా మెమెలు కోనిస్‌బర్గు నగరాలకు ఇవి చేరగలవనియు కూడ రూటరు విలేఖ్ వ్రాయుచున్నాడు.

ఈ ప్రాంతంలో జర్మను సైనికబలప్రతిష్ఠలు పూర్తిగ అంతరించి పోయేసమయం ఆసన్నమవుచున్నదనియు, అపజయం మీద అపజయం కలుగుటచే లెప్పోల్టుకు పీలు లేనిస్థితిలో జర్మను లున్నారనియు, త్వరలో జరుగనున్న తుదిసంఘర్షణములో జర్మనులకు పూర్తిపరాజయము కలుగుట తథ్యమనియు తోచుచున్నది.

విల్నానుండి రష్యాసేనలు నైరుతిదిక్కుగ ముందుకు నడచుచున్నవి. ఉత్తరమున ఈ సేనలు పెంప్యునగరానికి 7 మైళ్ళదూరంలో నున్నవి.

బాల్టికు ప్రాంతంలో నోవోసాలోలిత్కినుండి స్కావువరకు రష్యాసేనలు కొత్త యుద్ధరంగ మేర్పరచుకొని ముందుకు సాగుచున్నవి. లట్వియాలోని డ్విన్సుకునగరం ఈ సేనలకు లక్ష్యమైయున్నది.

బాల్టికు సముద్రతీరమునకు పురోగమనం సాగిస్తున్న రష్యాసేనలు కౌనాస్ నగరం సమీపిస్తున్నవనియు ఇప్పటికి జర్మనులు కొత్తసేనలను పంపి తీవ్రప్రతిఘటన సాగించుచున్నారనియు వార్తలు వచ్చుచున్నవి.

## గోడమీదిపిల్లి

### టర్కీ తాటస్థ్యం

వాషింగుటను, జూలై 12: టర్కీ మిత్రరాజ్యాలను చేరుతుందా అని కౌన్సిల్ హాల్ అడుగగా టర్కీ గోడమీదిపిల్లి వాటంగా వుందనీ మళ్లీ మన వైపుకు వురికితే వురకవచ్చునని అన్నాడు.

## టెండరు

తిరుమల తిరుపతి దేవస్థానములు,
తిరుపతి.

డ్రాయింగు, టైప్‌రైటరు, డూప్లికేటరు సామానులతో పహా స్టేషనరీ సప్లయిచేయుటకు 29-7-1944 తేదీకి మించకుండా కమీషనరుగారికి చేరులాగున, నిర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లు దూష్లికేటుగా కోరబడుచున్నవి.

టెండరుఫారములు, షరతులు తదితర వివరములు ఒకరూపాయి చెల్లించినచో పంపబడును.

(సం.) బి. వి. శ్రీహరిరావునాయుడు,
కమీషనరు,
టి. టి. దేవస్థానములు, తిరుపతి
(చిత్తూరు జిల్లా).

## ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

### నువ్వులనూనె సప్లయి

సుమారు 1,80,000 పౌండ్ల నువ్వులనూనె ఆగస్టు మొదలు అక్టోబరువరకు సప్లయిచేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

రాయపురం స్టాక్ డిపోకు మూడు మాసముల లాట్లవారీగా డెలివరీ చేయవలెను.

సప్లయిచేయబడు నువ్వులనూనె పరిశుభ్రమైనదిగాను, కలితీ లేనిదిగాను, శ్రేష్ఠమైన నువ్వులతండి తీసినదిగాను వుండవలెను.

కనసైన్‌మెంటులనుండి మాదరీలు తీసి, పరీక్షార్థమై గిండీలో గవర్నమెంటు అనలిస్టుకు పంపబడును. దానిలో కలితీ వున్నదని రిపోర్టు చేయబడినయెడల, పరీక్షకైన ఖర్చులు కంట్రాక్టరునుండి వసూలు చేయబడును. మరియు అతని సెక్యూరిటీ డిపాజిటు ఋక్తపరచుకొని, మొత్తము కంట్రాక్టు రద్దు చేయబడును.

ఖరీదు ఒక్కొక పౌండుకు తెలియపరచవలెను. పౌండు అనగా నికరము 8½ పౌనులు రాయపురంకు, ఉచితంగా డెలివరీ యివ్వవలెను.

ఇదేదు కంట్రాక్టు పూర్తికాలమునకు ఒకే రీతిగా వుండి, అమ్మకముపన్ను చేరి వుండవలెను.

మొదట నూనె కంట్రాక్టరు స్వంత డబ్బాలలో సప్లయి చేయవలెను. డెలివరీ చేసినప్పుడెల్లను, సదరు నూనె డబ్బాలకు బదులుగా సమానరకముగల రైల్వేడబ్బాలు వాపసు చేయబడును. కంట్రాక్టు పూర్తి అయినతరువాత, నూనెసప్లయి చేసిన డబ్బాలన్నియు ఖాళీగా తిరిగి వాపసు చేయబడును. ఈవిధంగా, నూనె డెలివరీ చేసినప్పుడెల్లను తిరుగు రవాణాలో ఖాళీ డబ్బాలు వాపసు చేయబడుచుండును. టెండరుపైపుల బండ్లచార్జి టెండరుదారే చెల్లించవలెను.

టెండర్లు 1944 జులై 22 వ తేదీ ఉదయము 10 గం॥లకు ముగింపబడును.

మద్రాసు, పార్కుటౌన్, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే చేమాస్టరు అండ్ క్యాషియర్ వద్దకు 250/- లు ధరావతు చెల్లించి సదరు రశీదును ప్రతి టెండరుతో జతపరిచి పంపవలెను. ఈ సొమ్ము తరువాత వాపసు చేయబడును.

కంట్రాక్టును సక్రమముగా నెరవేర్చుటకుగాను గెలుపొందిన టెండరుదారుడు 2000/-లు డిపాజిట్టు కట్టవలెను. యీ సొమ్ముకు వడ్డీ యివ్వబడదు.

ధరలు సీలుకవర్లలో పంపుచు కవరుపైన యీవిధముగా వ్రాయవలెను.

"ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే గ్రెయిన్ పాళులకు నువ్వులనూనె సప్లయి."

తక్కువ టెండరుగాని మరి యేయితర టెండరునుగాని అంగీకరింపవలసిన బాధ్యత రైల్వేవారికి లేదు. అవసరమైనచో కంట్రాక్టులో కొంతభాగమే యిచ్చుటకు రైల్వేవారికి అధికారము కలదు.

Park Town, Madras } Food Controller,
M. & S. M. Railway.

వెల్లింగ్టన్
నేడు సా॥ 6-30 రా॥ 9-30
శతుడ ధర్మ భంగము

HEWLETT'S
హ్యూలెట్స్ మిక్చర్
ఎల్లప్పుడు
అజీర్ణము
కడుపులోని
వ్యాధులకు
ఏవయస్సువారైనను
నిరపాయకరమైనది.
K 23
10 ఏండ్లకుపైగా పేరొందినది
మెడిసిన్లు అందరివద్దను, బజార్లలోను దొరకును.


## గంటల పంచాంగం

తారణ సం॥ ఆషాఢ బ॥ నవమి 1944 సం॥ జూలై 14 శుక్రవారం

సూ॥ న ప 8-15 అశ్వి ప 10-1 శే వర్జ్యం ఉ 6-45 వ సా 7-12.

బా॥ దశమి జూలై 15 శనివారం

శ॥ ద ప 1-30 భ ప 8-57 వర్జ్యం రా 8-38 మొ 10-11 కు.

# ఆంధ్రపత్రిక

తారణ సం॥ ఆషాఢ బ॥ నవమి
శుక్రవారము

## సమాధాన సూచనలు

భారత రాజకీయ రంగమున వ్యాపించి యున్న గాఢాంధకారమును తొలగించుటకు, గాంధిజీ, కారాగారవిముక్తి నందిన మరుక్షణము నుండియు సకల ప్రయత్నముల గావించుచుండెను. చరిత్రాత్మక మగు ఆగస్టుమాసమున, భారత జాతీయ నాయకులను ఆకస్మిక నిర్బంధ విధానమునకు గురిచేసిన నాటినుండియు, బ్రిటిషు అధికారవర్గమును, రాజకీయ నాయకులును గూడ, కాంగ్రెసుపై సకల విధములగు నిరాధార మగు ఆరోపణలను ప్రపంచమున వ్యాపింప జేయుచుండిరి. వానిలో, గాంధిజీ జపాను అభిమానియనియు, కాంగ్రెసుమిత్ర రాజ్యముల యుద్ధ ప్రయత్నముల నడ్డగించుటకుగాను సత్యాగ్రహోద్యమమును సాగింప నుద్దేశించెననియు గావించిన ప్రచారము ముఖ్యమైనది. గాంధిమహాత్ముడు ఈ యారోపణలకు ప్రత్యుత్తర మొసగుచు రాజప్రతినిధికి వ్రాసిన జాబులు ఇటీవలనే ప్రకటింపబడెను. బ్రిటిషు ప్రభుత్వ ప్రచారము నింతవర కెవరైన విశ్వసించియున్నచో, గాంధిజీ జాబులవలన నాయారోపణ లెంత నిరాధారమైనవో వారు స్పష్టముగ దెలిసి యుందురు. కాంగ్రెసు వైఖరిని గురించియు, మహాత్ముని ఉద్దేశములు గురించియు, బ్రిటిషు అధికారవర్గమునకు గాని, ఇతరులకు గాని ఇంకను ఏవిధమగు అనుమానము లున్నను, గాంధిజీ, న్యూస్ క్రానికల్ ప్రతికావిలేఖరి కొసగిన ప్రకటనవలన తొలగిపోగలవు.

కాంగ్రెసు వైఖరి అస్పష్టముగ నున్నదనియు, కాంగ్రెసు వంటి ప్రధాన రాజకీయ సంస్థ యుద్ధ ప్రయత్నములకు ప్రతికూలముగ నున్నంతవరకు, రాజ్యాంగ ప్రతిష్టంభనను తొలగించుటకు వీలు లేదనియు బ్రిటిషు నాయకులు ప్రపంచమున కింతవరకును దెలుపుచుండిరి. కాంగ్రెసు నాయకులను విడుదలచేయుచో, వారేమి చేసెదరో దెలియదనియు, అందుచే వారిని విడిచిపెట్టుటకుగాని, గాంధి మహాత్మునికి కాంగ్రెసు కార్యవర్గమును కలసికొనుటకు గాని అవకాశ మొసగుటకు వీలు లేదనియు వారివాదము. కాంగ్రెసు కార్యవర్గమును కలియుటకు గాని, లేనిచో, తాను రాజప్రతినిధిని దర్శించి మాటలాడుటకుగాని అవకాశ మొసగవలసిన దని గాంధిజీ బలిసిన కోరికను నిరాకరించుట కిట్టి కారణములే వెల్లడింపబడెను. గాంధిమహాత్ముని, కాంగ్రెసును ఎరిగినవా రెవరును నిజముగ నీ సంభాషణల ఫలితముల గురించి సంశయించి యుండరు. కాంగ్రెసు మొదటినుండియు గూడ నిరంతృత్వముల ప్రతిఘటించుచున్నది. కాంగ్రెసువారు కేంద్రమున వెంటనే జాతీయ ప్రభుత్వమును నెలకొల్పవలెనని గోరుటకు ప్రధాన కారణములలో నియంతృత్వములపై సంగ్రామమున ప్రజలు త్యాగముతో పాల్గొని సహాయ మొనర్చునటులు చేయుట ఒకటి. ఆ విషయమును కాంగ్రెసు నాయకు లెపుడును మరుగుపరచి యుండ లేదు. అట్టి సందర్భమున కాంగ్రెసు ఏమి చేయునోయని శంకించుటకు నిజముగ తావు లేదు. అయినను గాంధిజీ ఇపుడు గావించిన ప్రకటనయందు, దేశమున జాతీయ ప్రభుత్వ మేర్పడుచో కాంగ్రెసు అందు పాల్గొనుననియు, సంగ్రామ ప్రయత్నములకు తోడ్పడుననియు స్పష్టముగ వెల్లడించెను. ప్రస్తుత పరిస్థితులలో శాసనోల్లంఘనోద్యమమును సాగించు నుద్దేశము తనకేమాత్రము లేదని గూడ అభయమొసగెను. ఈ ప్రకటన యనంతరము కాంగ్రెసునాయకుల నింకను కారాగారమునం దుంచుటకుగాని, రాజ్యాంగప్రతిష్టంభనను తొలగించకుండుటకుగాని రాజప్రతినిధియు బ్రిటిషు అధికారవర్గమును ఏ విధమగు కారణములను గన్పరుపజాలరు.

రాజ్యాంగ ప్రతిష్టంభనను తొలగించుటకు మహాత్ముడు గట్టి ప్రయత్నముల గావింపవలెననియు, ఎట్టి త్యాగములనైన గావింపవలెననియు, మిత్రులును, తటస్థులును గూడ ఇంతవరకును పల్కుచుండిరి. మహాత్ముడీ ప్రకటనవలన, తనకు సాధ్య మగు మహత్తరత్యాగమును గావించెను. దీని నుపయోగించుకొని, ప్రతిష్టంభనను తొలగించవలసిన కర్తవ్యము బ్రిటిషు ప్రభుత్వముపై నున్నది.

## నిర్బంధితులైన జర్మను పౌరులు

### వదలిపెట్టటానికి ఒడంబడిక ఈడెను ప్రకటన

లండను, జూలై 11: జర్మనీలో గాని జర్మను ఆక్రమిత రాజ్యాలలో గాని నిర్బంధింపబడియున్న బ్రిటిషు సామ్రాజ్య పౌరులను జర్మను ప్రభుత్వంవారు విడిచిపెట్టేట్లుగాను, బ్రిటిషు సామ్రాజ్యభాగాలలో నిర్బంధింపబడిన జర్మను పౌరులను బ్రిటిషు ప్రభుత్వంవారు వదలిపెట్టేట్లుగాను ఒడంబడికజరిగినట్లు కామన్సుసభలో నేడు ఈడెనుమంత్రి చెప్పాడు.

## చర్చిల్‌కు చాంగ్ ప్రత్యభివందనం

వాషింగటను, జూలై 11: చైనా సప్తమ యుద్ధ వార్షిక సందర్భములో చర్చిలు పంపిన పరామర్శ సందేశానికి చాంగ్-కై-షేక్ ప్రత్యభివందనంచేస్తూ ఇల్లా కబురంపాడు. ఇప్పుడు మిత్రరాజ్యాలు చూపుతున్న అసమానధైర్యసాహసాలు చేస్తున్న సాహస యత్నాలు అక్ష రాజ్యాలరోజును దగ్గరకు తెస్తున్నయి. కి వ ఏమి పోరాటం చైనా ద్విగుణీకృతోత్సాహముతో శత్రువును ఓడించడానికే గాక ప్రపంచంలో శాంతి స్వేచ్ఛల స్థాపనకు కృషిచేస్తుంది.

## సైపాను ఆక్రమణ ప్రాముఖ్యం

సైపానుదీవి, జూలై 12: పసిఫిక్ రంగంలో అమెరికనులు ఆక్రమించిన సైపాను ద్వీపం 70 చదరపుమైళ్ల విస్తీర్ణం కలిగియున్నది. మధ్య పసిఫికులో ఇంతటి పెద్ద ద్వీపాన్ని అమెరికనులు ఇంతవరకు స్వాధీనపరచు కొనలేదు. ఇది పెద్దద్వీపమటమేకాక వైశిక దృష్టితో చూచిన అన్ని విధములా ప్రాముఖ్యమైనదని రూటరు ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నాడు. అమెరికను ఇంజనీయరులు హార్బరులను రిపేరు చేయుచున్నారనియు ఇక అమెరికానౌకా కేంద్రంగ వృద్ధి చేయబడుననియు, ఇచ్చటనున్న పెద్ద విమానాశ్రయాన్ని పునర్నిర్మించి అచ్చటనుండి జపానుపై బాంబులు వేయుటకు విమానాలను పంపగలుననియు రూటరు విలేఖరి వ్రాయుచున్నాడు.

## త్రోసి పుచ్చటానికి ఏమీకారణంలేదు

### రాజాజీ సూచనపై డా॥ అంబేద్కర్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూలై 12: డా॥ అంబేద్కర్ రాజాజీ సూచనలపై ఇల్లా తన అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నాడు: రాజగోపాలాచారి సూచన మంచిదానికే వస్తోంది. అయితే 1943 లో నేను చెప్పిన స్కీమే బాగున్నట్లు తోస్తుంది. దాని ప్రకారం పాకిస్తాన్ 10 ఏళ్లు పనిచెయ్యాలి. అప్పుడు హిందూస్థాన్‌లో కలిసి పోతామంటే అభ్యంతరం వుండకూడదు.

గాంధీగారు స్వయం నిర్ణయ సూత్రం అంగీకరించటం శుభావహం. కాని ఆమాట కాస్తా గాంధీజీ ముఖతః వస్తేనే ఉత్తమంగా వుండేది, మరతు లేకుండావుంటే ఇంకా భేషుగ్గా వుండేది. దీన్ని జిన్నాగారెల్లా తోసిపుచ్చగలడో తెలియదు. ప్రజానిర్ణయానికి వదలితే పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా హిందువులు ప్రచారం చేస్తారేమోనని జిన్నాగారి భయం అనుకుంటాను. ఇల్లాంటి సమస్యల పరిష్కారానికి ఇంతకన్న మార్గం ఏముంది? ప్రజానిర్ణయం లేకుండా ఇల్లాంటి సమస్య ఏదీగూడా ప్రపంచంలో పరిష్కారం కాలేదు. ఎంత పలుకుబడి, ఎంత శక్తికలిగిన పార్టీ అయినా ప్రజల హక్కులన్నీ కట్టిపెట్టుకుండామంటే సాధ్యం కాదు. ప్రజలే ప్రధాననిర్ణయకర్తలు.

ప్రజానిర్ణయంలో కొన్ని ప్రమాదాలున్నాయి. వాటి కన్నిటికి ఒడబడాలి. జిన్నాగారిని తప్పు పుంతలోకి లాగటానికి రాజగోపాలాచారి, కాంగ్రెసు ఈ పన్నాగం పన్నారని జిన్నాగారను కోవచ్చు. ముస్లింలను తమపక్కకు కొనివేస్తారనే భయం వుండవచ్చు. ముందు పాకిస్తానిచ్చి అల్లాటిపనేమన్నా చెయ్యాలని (రాజగోపాలాచారి పరువునష్టం కేసులో తేలినట్లు) మాస్టున్నారా అని జిన్నాగారడగవచ్చు. ఇది సహృదయంతో చేసేదేనీ అల్లాంటి 'తొక్కలో' ఏమీ వుండదనీ గాంధీగారు హామీ నివ్వాలి.

ఏమైనా, ఇందువల్ల రాయబారాలకు మంచి అవకాశం వుంది. సవర్ణులు దీన్ని ఆమోదిస్తారు. హిందూపత్రికలు హిందూ మహాసభ దౌర్జన్యాన్ని అణచిపెడతారని అనుకోవచ్చును.

## 'ఇక ఈ నాటకం చాలించవచ్చు!'

### ఫిరోజ్ ఖాన్ నూన్ ప్రకటన

లండన్, జూలై 12:—ముస్లిములు పట్టుబడున్నారు గనుక అఖండభారతం సాధ్యం కాదని హిందువులకు, హిందువులు కాదుటున్నారు గనుక పాకిస్తాను వల్లగాదనీ, అది దేశాన్ని ముక్కలు చేస్తుందనీ ముస్లింలకు చెపుతూవుండే పద్ధతిని ఇంకెంతకాలం సాగించడమనే సంగతి ప్రభుత్వం ఆలోచించుకోవలెనని నేడొక సభలో ప్రసంగిస్తూ సర్ ఫిరోజ్‌ఖాన్ నూన్ అన్నాడు. కడకు ఉభయులకు అశాభంగ కలిగి, పరిస్థితి విషమం కాగలదని హెచ్చరించాడు. ఉభయసంఘముల వివాదంలో జోక్యం లేకుండా ప్రభుత్వం వుండిపోవడం ఇదివరకంతా బాగానే వుంది గాని ఇకమీద ఎవరో ఒకరు ఏదో ఒక విధంగా ముందుకు వస్తేగాని సమస్య పరిష్కారమై దేశంలో శాంతిభద్రతలు నెలకొననిస్థితి ఏర్పడిందని నూన్ వాదించాడు.

## ఇది మంచిది కాదు

### రాజాజీ సూచనలపై సర్. నెతల్వాడు వ్యాఖ్య

బొంబాయి, జూలై 12: జిన్నాగారికి రాజాజీ సూచనలను ఖండిస్తూ సర్. చిమన్‌లాల్ సెతల్వాడ్, సర్. విఠల్ చంద్రా పర్కర్‌గారలు ఒక సంయుక్త ప్రకటనలో ఇలా తెలియజేస్తున్నారు.

"హిందూస్థాన్ పాకిస్థాన్ విభజన ముస్లిములకే శ్రేయస్కరం కాదు ఇప్పటి లొయలిటీస్ (మిశ్రమ) మంత్రివర్గముల ద్వారా తమకు ప్రభుత్వంలో రాగల హక్కులేవు హిందూస్థాన్‌లో మైనారిటీలైన ముస్లిములకు రానేరాదు.

"ప్రపంచమంతా ఏకంకావలెనని అనే సమయంలో ఇండియా విచ్ఛిన్నం కావలెనని యత్నించరాదు. చిలికలైన ఇండియా మాట అంతర్జాతీయ వ్యవహారములందు తగినంతగా పాటించబడదు. ఇండియా అంతా ఏకంగా నిలిస్తేనే, యుద్ధానంతరం ప్రపంచంలో దానికి యోగ్యస్థానం లభించేది.

"అంతే కాక దేశం రెండుగా విభజనై, ప్రత్యేక ప్రభుత్వాల హుకూమతో క్రింద పేర్కొన్న పటాలాలు పుట్టూ పుట్టే, కొన్ని సందర్భములలో దేశంలోని శాంతి భద్రతలకు భంగం కలగవచ్చుననే విషయం గమనింపదగినది."

## గాంధీజీ సూచనలు

1 వ పేజీ తరువాయి

### రెండవ ప్రకటన

వర్కింగు కమిటీ సభ్యులతో మాట్లాడవలెనని గాంధీజీ ఎందుకు కోరుచున్నాడు?

నేను గాంధిమహాత్ముని పంచగనిలో జూలై 4 తేదిని సందర్శించితిని. "భారత దేశములోని రాజకీయ ప్రతిష్టంభనమును పరిష్కరించు విషయములో తోడ్పడుటకు మా పత్రికా సంపాదకుడు చాలా కుతూహలముతో నున్నాడు. నేను ఆ విషయమై ఢిల్లీకి వెళ్ళియుంటిని కాని అక్కడ ఆశాభంగమైనది మీరు కూడా మాకు ఆశాభంగము చేయరని నమ్ముచున్నాను" అని నేను అన్నాను. ఆయనను నేనిట్లు ప్రశ్నించితిని. మీరు వైస్రాయి వేవెలు ప్రభువును కలుసుకొన్నారనుకోండి. మీరు ఎట్లా సంభాషణ ప్రారంభిస్తారు? ఆయనతో మీరేమి చెప్పెదరు?"

వెంటనే ఆయన యిట్లు బదులు చెప్పెను:— మిత్రమండలి యుద్ధ విజయ ప్రయత్నములకు తోడ్పడగలందులకే మీ సందర్శనము కోరితిని గాని, యుద్ధ ప్రయత్నముల నిరోధించు నిమిత్తమైకాదు. ఇందుకొరకే నేను కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడగోరుచున్నాను. సత్యాగ్రహి యైనవాడు ఖైదులో ఉంచబడిన వెంటనే, అదివరకు అతనికి యివ్వబడిన సత్యాగ్రహాధికారము సత్యాగ్రహ ధర్మసూత్రములు బట్టి అంతటితో అంతరించును. ఆకారణమువల్లనే వర్కింగు కమిటీ సభ్యులతో యిప్పుడు కలిసికొని మాట్లాడవలసిన అగత్య మేర్పడుచున్నది.

అప్పుడు నేనిట్లంటిని:— అయితే మీరు ఆగస్టు తీర్మానమునే వేదవాక్యంగా గ్రహించుటవల్లను, సత్యాగ్రహమునే పవిత్రాస్త్రముగా పరిగణించుచుండుటవల్లను, మీరు వర్కింగుకమిటీ సభ్యులను కలిసికొనినప్పుడు వారు, కాంగ్రెసు తరపున తిరిగి మీకు సత్యాగ్రహోద్యమాధికారము నొసంగవచ్చును. కనుక, మీరు వర్కింగు కమిటితో మాట్లాడి వచ్చినపిమ్మట, మీరు తిరిగి మీ పిస్తోలును వైస్రాయి శిరస్సుకు గురిపెట్టి బాంబుచేయవచ్చును. "ఈ ప్రకారంగా మీరు చేస్తారా చెయ్యండి! లేకపోతే, నేను సత్యాగ్రహం ప్రారంభిస్తాను." అని మీరు అనవచ్చును. ఈవిధంగా వైస్రాయి మీ విషయమై భావించుచుండవచ్చును ఆ విధంగా జరిగితే, నేటిపరిస్థితులు మరింత అధ్వాన్నము కాగలవు."

గాంధీజీ యిట్లు బదులుచెప్పెను. "ఆ విధంగా భావించుటలో నాయందు అపనమ్మక మున్నట్లు పూర్తిగా కన్పించుచున్నది. నేను మొదటినుండియు బ్రిటిషు వారికి అప్రమత్తుడనే విషయమును నమ్ముటలేదని బోధపడుచున్నది ఈ యుద్ధ సమయంలో అతిదారుణమైన పరిస్థితులు కన్పించినసేతప్ప సత్యాగ్రహాస్త్రమును నేను ప్రయోగించను. భారతదేశముయొక్క నైజస్వాతంత్ర్య స్వాస్థ్యములను నిరోధించినసేతప్ప అటువంటి ప్రయోగము జరుగనేరదు

### సత్యాగ్రహము సాగించము

అటుపిమ్మట నేనిట్లు ప్రశ్నించితిని. "వర్కింగుకమిటీ సభ్యులు నేడు జెయిలులో నుండి విడుదలచేయబడిరనకోండి. భారతీయులుకోరేది బ్రిటిషు ప్రభుత్వం యివ్వదనుకోండి. మీరు అప్పుడు సత్యాగ్రహం ప్రారంభిస్తారా?"

గాంధీజీ ఇట్లు బదులుచెప్పెను:—

"వర్కింగుకమిటీ సభ్యులు విడుదలయైనపిమ్మట నిజపరిస్థితులను వారే పరిశీలిస్తారు. వారితో వారున్నూ నాతో నున్నూ కలిసి సంగతి సంప్రదింపులు చర్చిస్తారు. నేను మాత్రం ఒక్కమాట నొక్కి వక్కాణించగలను. సత్యాగ్రహోద్యమం ప్రారంభించవలెననే సంకల్పం నాకు నేడు లేదు. 1942 సం॥ నాటి కథాక్రమములోనికి నేను దేన్ని వెనుకకు యీడ్చుకొనిపోజాలను. చరిత్రగాథ పునరావృత్తి కాజాలదు. కాంగ్రెసుయొక్క అధికారము పొందవలసిన దానే, ప్రజాసామాన్యమునందు నాకు కలదని చెప్పబడే పలుకుబడిని పురస్కరించుకొని నేనే సత్యాగ్రహమును ప్రారంభించవచ్చును. కాని, నేను ఆ విధంగాచేస్తే, బ్రిటిషు గవర్నమెంటును లేనిపోని చిక్కులపాలు చేసినవాడ నగుదును. ఇది నా ఉద్దేశంకాదు. కాని, దేశంలో ప్రజలు దుర్భరమైన అవస్థలపాలవుతూ ఉంటే, కాంగ్రెసు వర్కింగు కమిటీ చలనం లేకుండా ఉండజాలదు. బ్రిటిషువారి చేతులలోనున్న అధికార బాధ్యతలు, భారతీయులకు ఒప్పగింపబడిననే తప్ప, ప్రజల దుర్భలావస్థలను తొలగించుటకు సాధ్యము కాదని నా దృఢ నిశ్చయము. అట్టి అధికారపరివర్తనము లేనియెడల, ప్రజల దురవస్థలను తొలగించుటకై కాంగ్రెసు నాయకులు చేసెడి ప్రయత్నముల మూలంగా, ప్రభుత్వమునారితో చాలా సంఘర్షణ సంభవింపగలదు"

ఆయన మాటలకు నేను ఆడ్డువచ్చి ఇట్లు ప్రశ్నించితిని:—

"ప్రస్తుత పరిస్థితిలో ఈ యుద్ధం ఇట్లా సాగుతూఉంటే, బ్రిటిషువారు, తమ చేతిలో ఉన్న అధికారమును ట్రాన్సఫరు చేస్తారని నేను తలంపను."

### 1942 సం॥లో కోరినదానికి, ఇప్పుడు కోరుచున్న దానికి భేదంకలదు

గాంధీజీ యిట్లు ప్రత్యుత్తర మిచ్చెను:- 1942 సం॥లో మేము అడిగిన దానికన్ని, ఇప్పుడు అడుగబోయే అధికారమునకన్నూ చాలా వ్యత్యాసం కలదు. సివిలు పరిపాలనాశాఖ యావత్తు మాత్రం జాతీయ ప్రభుత్వవర్గమునకు ఒప్పజెప్పితే చాలును. 1942 సం॥లో మేము కోరినది అదికాదు.

అట్టి జాతీయ ప్రభుత్వ వర్గములోని కార్యవర్గ సభ్యులు సెంట్రలు అసెంబ్లీ మెంబర్లచే ఎన్నుకోబడినవారై యుంటారు. దీనిచే యుద్ధకాలంలో యివ్వబడిన భారతదేశ స్వాతంత్ర్యముగా పరిగణిస్తాను 1942 సం॥ నాటి సంగతి సందర్భములకంటె ఇది సంస్కరింపబడిన కొత్త మార్గముగా నాకు తోచినది.

రైల్వేలను మిలిటరీ అధికారులే తమ వశంలో ఉంచుకొంటే ఎట్లా? అని నేను గాంధిజీని ప్రశ్నించితిని. యిందుకు గాంధీజీ యిట్లు చెప్పెను.

మిలిటరీవారికి కావలసిన సౌకర్యముల నన్నింటిని జాతీయ ప్రభుత్వ వర్గము వారే కలుగజేస్తారు. ఆర్డినెన్సు ప్రభుత్వపద్ధతికి బదులుగా జాతీయ ప్రభుత్వవర్గమే సవ్యంగా పరిపాలన సాగిస్తుంది."

"అయితే వైస్రాయి ఊరటాడా?" అని నేను ప్రశ్నించాను.

"అవును. ఉంటాడు కాని, ఇంగ్లాండులో రాజుగారు ఉన్నట్లుగానే ఉంటాడు. వ్యవహారబాధ్యత వహించిన మంత్రులు అతనికి సహాయధురీణులు ఉంటారు. రాష్ట్రాలలో కూడా ప్రజాప్రతినిధి మంత్రివర్గములు తిరిగి వస్తాయి. అవిధంగా కేంద్ర ప్రభుత్వంలోను రాష్ట్ర ప్రభుత్వములలోను జాతీయమంత్రివర్గములు తిరిగి ఏర్పడును. ఇక మిలిటరీ వ్యవహారముల విషయములో వైస్రాయియున్నూ సర్వసేనాధిపతి యున్నూ సర్వాధికారము వహింపగలరు. ఈవిధంగా దేశరక్షణ వ్యవహారశాఖ ప్రజాప్రతినిధులను మంత్రులు వశమందే యుండును. వారు అనేక వ్యవహార విధానములను నిర్ణయించగలరు. భారతదేశములో మిత్రసేనలు తమ యుద్ధవ్యూహములను సాగింపవచ్చును. అటువంటి జాతీయ ప్రభుత్వవర్గము లేకుండా జపానువారిని జయించుట సాధ్యముకాదని నా నమ్మకము.

### మిత్రసైన్యము యుద్ధవ్యయము

భారతదేశములో మిత్రసేనలు చేసెడి యుద్ధమునకగు ఖర్చును భారతదేశము భరించవక్కరలేదని గాంధిజీ స్పష్టీకరించెను.

నేనిట్లు ప్రశ్నించితి:— "జాతీయ ప్రభుత్వవర్గమును ఏర్పాటు చేయదలచితే, అందులో చేరవలెనని మీరు కాంగ్రెసువాదులకు సలహా యిస్తారా?"

అవును. సలహా యిస్తానని గాంధిమహాత్ముడు బదులు చెప్పెను.

"అయితే, కాంగ్రెసునాయకులు జాతీయప్రభుత్వవర్గములో చేరి యుద్ధకార్యములకు తోడ్పడెదరను మాటస్పష్టము. అప్పుడు మీ పని ఏమిటి?" అని నేను ప్రశ్నించాను.

"నేను సదా సర్వకాలావస్థలయందును శాంతినే కోరుచుండును. అధికార స్వాతంత్ర్య వాగ్దానము చేయబడిన పిమ్మట, నేనక కాంగ్రెసుకు సలహాదారుగా వ్యవహరించడం విరమిస్తాను. యుద్ధమును గురించివాడ్డ గనుక, నేను దూరంగా తొలగి ఉంటాను. నేను జాతీయప్రభుత్వ వర్గమునుగాని, కాంగ్రెసునుగాని ప్రతిఘటింపను. దేశంలో సవ్యంగా సాగుచుండెడి నిత్యకృత్యవ్యవహార చక్రముతో ఏర్పడిన జోక్యము కలుగచేసికొనకుండా తొలగియుండుటయే నేను చేసెడి సహాయము భారతదేశంలోని ప్రజలకు శాంతి ప్రియత్వము కలిగేటట్లుగా, నా జీవిత ప్రభావము పనిచేయ గలదనే నమ్మకంతో నేను ప్రవర్తిస్తాను. ఆ విధంగా ప్రపంచములో నిజమైన స్థిరమైనశాంతి, సోదరభావము జాతి రంగు భేదముతో నిమిత్తం లేకుండా కలిగేటట్లు కృషిచేస్తాను."

### సివిలు-మిలిటరీ సంఘర్షణవస్తే?

నేనిట్లు ప్రశ్నించితి: సివిలు అధికారులకును మిలిటరీ అధికారులకును వ్యవహార విషయములలో సంఘర్షణ వస్తుందనుకోండి, ఉదాహరణకొక విషయం చూపిస్తాను; 2,000 టన్నుల ఆహార పదార్థములను రవాణాచేయుటకై ఒక రైలు మార్గం ఉపయోగించవలెనని సివిలు అధికారులు అంటారు. ఆ రైలుమార్గములను మందుసామగ్రి రవాణాకు ఉపయోగించుకోవలెనని మిలిటరీ అధికారులు అంటారనకోండి? అప్పుడు మీరేమి సలహా యిస్తారు?

గాంధిజీ యిట్లు బదులుచెప్పెను: అటువంటి వ్యవహారములలో నేను సలహాచెప్పబూనుకొనను. నేను సలహాచెప్పబూనుకొనినట్లయితే, మిలిటరీ అవసరములకే ముందుగ అవకాశమొసంగవలె నంటాను కాని, ఏ ప్రాంతంలోనైనా, అవటి ప్రజల యోగక్షేమములను లక్ష్యంచేయకుండా, ఆ ప్రాంతంలోని యిండ్లను మిలిటరీవారు ధ్వంసం చేస్తామనే యెడలను, అచటనైన కయుద్ధ సాధకమును జేస్తామనే యెడలను, అటువంటిది కూడదు, ఆగండి అంటాను, అసలు రహస్యం ఏమిటంటే, పరస్పరవిశ్వాసం ఉంటే చిక్కులురావు. వచ్చినప్పటికి సులభంగా పరిష్కరించుకోవచ్చు పరస్పరవిశ్వాసంలేకపోతే నేను పని చెయ్యలేను. విశ్వాసం లేకపోతే మిత్రమండలి విజయంకోసం నేను కృషి చెయ్యలేను. వారు నన్ను నమ్మితే, పరస్పరమైన ఒడంబడిక సులభంగా యేర్పడుతుంది. భారతదేశానికి స్వాతంత్ర్యం లభిస్తే ఆసియా ఖండరాజ్యాలకు యితర పరపీడిత రాజ్యాలకు స్థైర్యోత్సాహములు కలుగగలవు ఈ లోజున నీగ్రోలకు విమోచన సూచనలు కన్పించుటలేదు. కాని, భారతదేశానికి స్వాతంత్ర్యంవస్తే వారికి ధైర్యం కలుగుతుంది.

చివరకు నేనిలా ప్రశ్నించాను:— "హిందూ మహమ్మదీయ విభేదముల మాట ఏమిటి?"

గాంధీ యిట్లు జవాబు చెప్పెను:— "బ్రిటిషువారికి సదుద్దేశాలుంటే చిక్కులేవు"

### నా పరిస్థితి

చివరకు గాంధీజీ ఇట్లు చెప్పెను. వైస్రాయి తనమట్టుకుతాను స్వయంగా ఏమి సంకల్పించినప్పటికీ, రాజకీయరంగంలో ఆయనకు స్వతంత్రాధికారం లేదు. చర్చిలుగారికి సమాధాన పద్ధతి గిట్టదు. వార్తలు నిజమయితే ఆయన నన్ను అణగద్రొక్కవలెననే సంకల్పంతో ఉన్నాడని బోధపడుతున్నది.

ఈ కూట అసత్యమని ఆయన ఎప్పుడూ ఖండించలేదు. అయితే ఇందులో నామట్టుకు శోభస్కరమైన అంశమున్నూ, ఆయన విషయంలో శోచనీయమైన విషయమున్నూ ఏమిటంటే సత్యాగ్రహిని సంహరించడం ఎవరికి సాధ్యంకాదు. సత్యాగ్రహియైనవాడు తనంతటతాను తనదేహమును ఆహుతిచేస్తాడు. అందువల్ల అతని ఆత్మనిర్బంధవిమోచన పొందును.

### గాంధీజీ తనవాక్యముల సార్థకతను విశదీకరించాడు

గాంధీజీ యీ ఆంగ్లేయ పత్రికా ప్రతినిధితో మాట్లాడినంతలో, తాను వెలిబుచ్చిన అభిప్రాయము లన్నియు తన స్వీయాభిప్రాయములుగానే చెప్పితిననియు, కాంగ్రెసు తరపున చెప్పలేదనియు స్పష్టీకరించెను. కాంగ్రెసు వర్కింగు కమిటీ తరపున వారి భావములను నేను యీ రోజున ఎంతవరకు వివరింపగలుగుచున్నానో వారికే తెలియును

నా తాత్పర్యం యీ రెండు అభిప్రాయ ప్రకటనలన్నూ సంబంధము లేనట్టిదను హిందూ మహమ్మదీయ రాజీ పరిష్కార సూచనల సందర్భములో కూడా, నేను హిందువు నన్నభావంతో వ్యవహరించలేదు. నేను ఆర్యంతము భారతీయుడననే భావంతోనే ఆ విషయంలో ప్రవర్తించాను. హిందూమత విశ్వాసి నేనేది. నాకు సంబంధించిన స్వవిషయము. ఈ హిందూమత సిద్ధాంతములలో అన్ని మతముల సిద్ధాంతములు చేరియున్నవనియే నా నమ్మకము. నేను ప్రజాభిప్రాయమునే అనుసరిస్తూ ఉంటాననే విషయమున్నూ నాతత్వమును ప్రజలు అర్థంచేసికొనగ్రహించాలనే విషయమున్నూ నిర్వివాదాంశములు కాని, నేను అవలంబించిన వ్యవహారపద్ధతి దానిమీద ఆధారపడలేదు.



ఈ రెండు బిడ్డలకును దాని శ్రేష్టమైన గుణము తెలియును

ఉడ్‌వర్డ్స్ గ్రైప్‌వాటర్ బిడ్డలను రక్షించుచున్నది

WOODWARD'S GRIPE WATER keeps baby well

W. WOODWARD, LTD., LONDON, ENGLAND.



డబ్బుతో కొనదగిన శ్రేష్ఠమైన సిగరెట్లు

పది సిగరెట్లు నాలుగు అణాలు

మరియు స్థానికమైన లేక రాష్ట్రీయమైన పన్ను పన్నుయోగం అల్పపన్ను అదనముగా చేర్చబడును.

W D & H. O. WILLS. BRISTOL & LONDON.

NC/15


## ఆహారకమిటీ సమావేశం

### నిడదవోలులో కట్టెల కరువు

నిడదవోలు, జూలై 8: నిడదవోలు పట్టణ ఆహారకమిటీ కార్యదర్శియైన శ్రీ పామన ప్రభాకర, మడిపల్లి సత్యనారాయణ గారి కొట్టులో తెల్లకాగితములకు కంట్రోలు రేటుకు మించి అమ్ముచుండగా తెలిసి స్థానిక రెవిన్యూ యిన్‌స్పెక్టరుగారిని తీసుకొని వచ్చి కేసు పట్టించారు. రెవిన్యూ ఇన్‌స్పెక్టరుగారు తణిఖీచేయగా 84 కాగితములు స్టాకుకుమించి వున్నాయి. తెల్లకాగితములన్నూ, మరి కొంతమందివద్ద స్టేటుమెట్లన్నూ తీసుకొని రెవిన్యూ యిన్‌స్పెక్టరుగారు రిపోర్టుచేసినట్లు తెలియుచున్నది.

నిడదవోలులో పుల్లలకరువు చాలా దారుణంగా యుంది. కంట్రోలురేటుకు పుల్ల ఎక్కడా దొరకడంలేదు. ప్రజల యిబ్బంది చెప్పనలవికాదు. అధికారులు యింతవరకు ఎట్టిచర్య తీసుకొన్నట్లు కనపడడంలేదు.

## వాణిజ్యమండలి

### వర్తకుల ఇబ్బందుల గురించి విజ్ఞప్తి

గుంటూరు, జూలై 9:—నిన్న గుంటూరువాణిజ్యమండలి (ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్సుశాఖ)వారు కమర్షల్ టాక్స్ డెప్యుటీ కమిషనరు రా॥ బి॥ సి దొరస్వామి గౌండరుగారికి "తేనీటివిందు" హిందూకళాశాల భవనములో నిచ్చారు. శ్రీ ఉప్పుటూరి పున్నారావు ఎం.ఎల్.సి. (అధ్యక్షులు) వర్తకుల కష్టములనుగూర్చి విజ్ఞప్తిపత్రము తయారుచేసి యిచ్చారు.

శ్రీ గౌండరుగారు ఈ ఆహ్వానమునకు తను వందనము లర్పించుచు, వర్తకుల కష్టములను తమసాధ్యమైనంతవరకు తొలగించెదమని చెప్పారు.

రా॥ సుబ్బరావుగారి వందనముతో సభ ముగిసెను.

### ప్రధాన న్యాయమూర్తి పదవి పొడిగింపు

మదరాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సర్ లయనల్ లీచ్‌గారి ఉద్యోగ కాలపరిమితి 1945 ఫిబ్రవరి 3 నుంచి ఒక సంవత్సరం వరకు ఇండియా కార్యదర్శిచే పొడిగించబడినట్టు తెలుస్తున్నది.

## విశాఖ ఏజన్సీలో ఉర్లగడ్డల పంట

### ప్రభుత్వంవారి స్కీము

మద్రాసు, జూలై 12: విశాఖపట్నం ఏజన్సీలో ఉర్లగడ్డలను పండించుటకుగాను ఒక స్కీము ఇటివరకే ప్రభుత్వంవారి అలోచనయందుండెను. ఆరకు లోయలలో 5000 యకరముల భూమిని ఇందు నిమిత్తం అభివృద్ధి పరచి, వినియోగించ బూనికి ప్రభుత్వంవారు రిపుడొక స్కీమును అంగీకరించారు. ఈ ప్రాంతంలో మలేరియా జాడ్యమును నశింపుచేసి, అక్కడ నివసించే కొండజాతులవారి క్షేమాభివృద్ధులకు తోడ్పడుటయూ, సారవంతమైన భూమిని సద్వినియోగపరచి ప్రజల ఆర్థికస్థితిని పెంపొందించుటయు ఈ స్కీము యొక్క ముఖ్యోద్దేశము. 1250 యకరాలలో ఉర్లగడ్డలు, ఇతర ఊరగాయలు పండించుటానికై డిపార్టుమెంటు తరపున భూమి సాగుచేయుచుండును. కొండజాతులవారికి భూమి కౌలు కివ్వబడును. మూడేండ్ల అనంతరం డిపార్టుమెంటు వ్యవసాయం ఆపివేయబడును.

## మదనపల్లి శానిటోరియం

మదనపల్లి, జూలై 11: మదనపల్లి ఆరోగ్యవరం శానిటోరియం (క్షయరోగ చికిత్సాలయం) వా 8 1943 సంవత్సరము వార్షిక నివేదిక వెలువడింది 712 చికిత్స పొందుటకు వచ్చిన రోగులలో 457 మంది 1943 సంవత్సరములోను, 255మంది 1942 లోను చేరినారు. వీరిలో 466 మందిని డిశ్చార్జిచేశారు. డిశ్చార్జి చేయబడిన వారిలో 265 మంది మద్రాసు రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుండి వచ్చినారు. వీరిలో గుంటూరుజిల్లావారి సంఖ్య అధికం. మిగిలినవారిలో యితర రాష్ట్రాలనుండిన్నీ సిలోన్‌నుండిన్నీ వచ్చినవారున్నారు. వీరిలో కలకత్తావారు ఎక్కువ. డిశ్చార్జి చేయబడిన 466 మందిలో 398 మంది శ్వాస సంబంధమైన క్షయతో బాధపడుతూ వుండినవారే అందులో 207 మందికి రోగం పూర్తిగా నయమైంది. రిపోర్టులోని లెక్కలను పరిశీలించగ రోగం ముదిరిపోవక మునుపే రోగులను చికిత్సకు తీసుకునిరావలెననే అంశం ప్రజలు గుర్తించుకోవల్సిందిగ కనపడుతూవుంది. శానిటోరియం స్థాపితమైన 28 సంవత్సరాలలో 6747 మంది రోగులకు చికిత్సచేయబడింది అందులో 4740 మందికి నివారణ అయింది. గత సంవత్సరం చికిత్సకు వచ్చిన రోగులలో వ్యవసాయదార్లు, వ్యాపారస్థులు, గుమాస్తాలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు వరుసగ అగ్రస్థానం ఆక్రమిస్తారు. రోగుల సంఖ్యలో 16 నుండి 30 సం॥ల వయస్సుకు లోపుగ ఉన్న స్త్రీ పురుషులే యెక్కువ. అందు 16 నుండి 20 సం॥ల యువతుల సంఖ్య అధికంగ వుంది.

రోగులనుండి 1943 లో ఒకటిన్నర లక్ష రూపాయలు ఫీజు మొదలైన రూపకంగ వచ్చింది. ఉదారస్వభావులూ అభిమానులూ రు. 30,000 లకు పైగా విరాళాలు పంపించారు.

## రు. 1800 ల ఆస్తి చోరి

### 5 గురు అరెస్టు కాబడిరి

చీరాల, జూలై 11: విడపలపాడు గ్రామములో శ్రీ. రంగయ్యగారి యింట్లో చోరులు ప్రవేశించి రు 1800 ఆస్తి తస్కరించిరి ఈ విషయమును వారు పోలీసువారికి రిపోర్టుచేసిరి. బాపట్ల సర్కిల్ యిన్‌స్పెక్టరు కె కేశవరావుగారు ఈ విషయములో పనిచేయుచున్నారు ఘనూరు 700 రూపాయిల ఆస్తి పట్టుకొనబడెను. విచారణలో 5 గురు అరెస్టుకొనబడిరి. 1942 లో జరిగిన చోరికి సంబంధించిన ఒకమనిషి ఈ విషయములో పట్టుబడెనని తెలియుచున్నది. పోలీసువారు యింకను దర్యాప్తు గావించుచున్నారు.

### చేనేత వస్త్రవ్యాపారము

హోల్‌సేల్, చిల్లర చేనేత వస్త్రవ్యాపారము ఒకే కొట్టులోనే రెంటికి కలిపి ఒక లైసెన్సుతోనే జరుపవచ్చునని మద్రాసు ప్రావిన్షల్ టెక్స్‌టైయిల్ కమిషనరుగారు ఉత్తరువులు జారీచేసిరి.

### ప్రభుత్వపు మెడికల్ ఆఫీసర్ల రాజీనామా

గుంటూరు: మద్రాసుప్రభుత్వపు ఉత్తరువు ప్రకారము, గుంటూరుజిల్లా మెడికల్ ఆఫీసరు, ఇతర ప్రభుత్వపు మెడికల్ ఉద్యోగస్థులు, అఖిలభారత మెడికల్ సంఘపు గుంటూరు శాఖవంతి తమ పదవులకు రాజీనామా నిచ్చారు. జిల్లా మెడికల్ ఆఫీసరు గుంటూరు బ్రాంచి అధ్యక్ష పదవికి రాజీనామా నిచ్చారు. ఈ రాజీనామా లన్నియు, బ్రాంచి కార్యదర్శియగు డా॥ జి. వి. సీతారామంతరావుగారికి పంపబడ్డవి.

### శ్రీయుత దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులు

గుంటూరు, జూలై 11: శ్రీయుత దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులు గారు యింకా జీవితముగా నున్నారు. వారి ఆరోగ్యము కుదురుపాటు కాలేదు. మొన్ననే మరల మలేరియా జ్వరముచే బాధపడ్డారు.

### నారాయణవరం చేనేత పారిశ్రామిక సంఘం

నారాయణవరం, జూలై 9: మద్రాసు రాష్ట్ర చేనేత సహకార సంఘ జనరల్ మేనేజర్ శ్రీ ఎ. డి. బాలసుందరం మొదలియార్‌గారు నారాయణవరం చేనేత సహకార సంఘమునకు విచ్చేసి, సంఘ అభివృద్ధికి నూతన నావకాశములను కల్పించుటకు వాగ్దానమునిచ్చి, ప్రస్తుత సంఘ పరిపాలనను కడుంబుడు ముదిమంది పడలిరి.

ఈ గ్రామ చేనేత సహకార సంఘ వార్షికోత్సవ 10 తేదీలు మరియు 44-45 సం॥కు శ్రీ తిరుపతి మునిసామి పట్టగారిని అధ్యక్షులుగనూ, శ్రీ గోపాల్ పేరు మాసు పట్టగారిని కోశాధికారిగనూ ఉండునట్లు తీర్మానించుకొని.

## చెన్నపురిలో నీటి సరఫరా అభివృద్ధి

మదరాసు, జూలై 12:—దక్షిణ మదరాసు ప్రాంతాలకు నీటి సరఫరా అభివృద్ధి చేయుటానికిగాను 20 లక్షల 50 వేల రూపాయలు కార్పొరేషనువారికి సగం గ్రాంటుగను సగం అప్పుగను యిప్పించవలసిందిగా మదరాసు కార్పొరేషను సభలో నిన్నపాయంత్రం చర్చించి ఆ అంశాన్ని పరిష్కరించుటకు స్థాయి సంఘంవారికి పంపివేశారు. సమగ్రమైన స్కీముతో యీ విషయాన్ని కూడా చేర్చవలసిందని వారికి నిర్ధారణ చేశారు. మేయరు డా॥ నియమతుల్లాగారు అధ్యక్షత వహించారు.

శ్రీ రాజమన్నారుకట్టి ఆరంప్రాంగ్ థామ్సనుగార్ల సభ్యత్వం పునరుద్ధరింపబడినది. గుడ్డివాళ్ల సహాయ సంఘానికి శ్రీ గద్దె రంగయ్యనాయుడు, శ్రీ సుందరరావు నాయుడు, శ్రీ గోపాల మీనన్ గార్లు సభ్యులుగా నియమింపబడ్డారు. మూడు పసిపిల్లల పాఠశాలలను ప్రారంభించవలసిందిగా శ్రీ ఏ. ఆర్. వి. ఆచార్‌గారు దెచ్చిన తీర్మానం ఆమోదింపబడింది. బడిపిల్లలకు మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు మరుచేశారు. కార్పొరేషను ఉద్యోగులకు అధిక ధరల అలవెన్సులు హెచ్చింపవలసిందని ప్రశంసరాగా శ్రీ దామోదరంనాయుడుగారు స్థాయి సంఘానికి ఆ అంశాన్ని వదిలేయమన్నారు. అంతటితో 21 వ తేదీకి వాయిదా వేయబడెను.

## ఇరిగేషను పనుల చట్టం సవరణ

మదరాసు ఇరిగేషను పనుల చట్టం సవరణ బిల్లు ప్రభుత్వంవారు యీ వారం గజెటులో ప్రకటించిరి. దానికి ఆక్షేపణలున్నచో అక్టోబరు 22 తేదీ లోగా తెలుపుకోవలెను.

జమీందారీ భూములకు, రయిత్వారీ భూములకు సంబంధించిన ఇరిగేషను కట్టడములు కట్టించవలసి యున్నచో అందుకవసరమగు భూమిని తీసుకొని, కట్టడమును ప్రభుత్వంవారే కట్టించి అది జమీందారీ భూముల కెంతవరకు లాభించునో అవంశుకి ఖర్చులలో భాగమును జమీందారుపద్ద తీసుకొనుటకును, రయిత్వారీ పొలాలందు పన్నులు ఎక్కువచేయుటకును ప్రభుత్వంవారికి యీ చట్టం అధికారం యిస్తున్నది.

## మదరాసులో రేషనింగు

చెన్నపురి బియ్యం వ్యాపారస్థుల సంఘ ప్రథమ వార్షికోత్సవం నిన్న సాయంత్రం సెంటు మేరీస్ హాలులో శ్రీ సాంబ రామమూర్తిగారి అధ్యక్షతను జరిగింది. కలెక్టరు జేగారు హాజరయ్యారు. శ్రీరామమూర్తిగారు మాట్లాడుతూ యిలా చెప్పారు: రేషనింగు యీ భారతదేశానికి కొత్త. యుద్ధంవల్ల యీ అవసరం కలిగింది. మదరాసులో యీ స్కీము చాలా జయప్రదంగా అమలు జరుపబడింది. ఇందుకు అధికార్లు అనధికార్లు సమంగా బాధ్యులు. అయితే యీ పద్ధతిలో యింకా చాలా మార్పులు చేయాల్సియున్నాయి. ఇక రేబస్తాలోనన్నా కొరత కనిపిస్తే తీసి చూచుకోవచ్చు. లాభం తక్కువనే విషయంలో ప్రజాసేవమాట కొంతేం వర్తకులు జ్ఞాపకానికి దచ్చుకోవాలి. అయితే కొంత మంచి ఉంటుంది, కొంత చెడును ఉంటుంది. మీ సంఘం అభివృద్ధికావాలని కోరుచున్నాను.

## కట్టెపుల్లలు

మదరాసు నగరంలో వంటచెరకు పెద్ద కట్టెలతోబాటు చిరుపుల్లలుగూడ నూరు 11, 11½ 12½ అణాల చొప్పున ధరను పెంచుచు ప్రభుత్వంవారు ఉత్తరువులు చేసిరి.

## శ్రీ కృపానిధిగారు

### ఆంధ్రపత్రికసంపాదకీయవర్గం విందు

ఆంధ్రపత్రిక సంపాదకవర్గంవారు నిన్న సాయంత్రం మోహనస్ కేఫ్‌లో హిందూస్తాన్ టైమ్సు సంయుక్త సంపాదకులైన శ్రీ ఎ. వి. కృపానిధిగారికి అల్పాహార విందు చేశారు. శ్రీ నీలంరాజు వెంకటశేషయ్యగారు కృపానిధిగారి దేశభక్తినీ, పత్రికా నిర్వహణంలో వారి శక్తిసామర్థ్యాలను వివరించారు. కృపానిధిగారు ఆంధ్రులు. పత్రికా రచనను గూర్చి ముచ్చటిస్తూ ప్రసిద్ధ పత్రికా రచయితలకు ఆంధ్రదేశంలో లోటులేదన్నారు. ఢిల్లీలో ఆంధ్ర సంఘం పెట్టి ఆంధ్ర అభ్యుదయానికి పాటుపడాలని అక్కడి ఆంధ్రులు ప్రయత్నిస్తున్నారనీ, ఒక గ్రంథాలయాన్ని నూరు పెట్టవలసియున్నారనీ, అందుకు పదగాంధ్రుల ఆశీస్సులు కావాలనీ చెప్పారు.

శ్రీ కృపానిధిగారు ఇవాళ హృదయం గ్రాండ్ ట్రంకు ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీ వెళ్లి పోతారు.

## జనరల్ నోటీసు

శ్రీ రాజా బామర కుమార వెంకటమహీపాల్ బహదూర్‌వారు కాళహస్తి కుమారరాజా, కాళహస్తి, గారిచే ప్రకటింపబడిన నోటీసు.

ఇందుకు సంబంధించిన యావద్వందికి తెలియజేయునదేమనగా, నా దత్తతండ్రి శ్రీ రాజా బామర కుమార వెంకటలింగమనాయనిం బహదూర్‌వారు, కాళహస్తి రాజాగారికిన్ని, నాకున్ను జరిగిన 28.4.43 తేదీ అగ్రిమెంటుప్రకారమున్ను, అదే తేదీన పైన తెలిపిన కాళహస్తిరాజాగారు నాకు గ్రాసియిచ్చిన సర్వముక్త్యారునామా ప్రకారమున్ను కాళహస్తిరాజాగారియొక్క సమస్త చరస్థిరాస్తులు, అవిభక్తయెస్టేటు నాకు చెంది, నా మేనేజిమెంటులో నున్నవి. అప్పటినుండి నేను వాటిని స్వాధీనపరచుకొని మేనేజిమెంటు చేయుచున్నాను.

మరియు సదరు అగ్రిమెంటు, సర్వముక్త్యారునామాక్రింద పైన తెలిపిన రాజాగారికిని అవిభక్తయెస్టేటుకును చెందిన సమస్తమైన డిక్రీలు, క్లెయిములనబట్టి రావలసిన డబ్బు, ఆస్తులు యావత్తు వసూలుచేసి రాబట్టుకొనుటకు నేనుమాత్రమే హక్కుకలిగియున్నాను. కాళహస్తి రాజాగారికిని, కాళహస్తి యెస్టేటుకున్ను చెందిన గ్రామములు, భూములు, తోటలు, యిండ్లు, తదితర స్థిరాస్తులనుండి రావలసిన ఆదాయములు, అద్దెలు, లాభములు అన్నియు వసూలుచేసికొనుటకు, నేను హక్కు కలిగియున్నాను. ఏడిక్రీలుగాని, యే క్లెయిములుగాని, యే ఆస్తులుగాని వసూలుచేయుటకుగాని, రాబట్టుకొనుటకుగాని, పరిష్కరించుటకుగాని లేక వాటివిషయములలో రాజీపడుటకుగాని కాళహస్తి రాజాగారికి యేమాత్రము హక్కులేదు.

మరియు కాళహస్తి రాజాగారికిని, కాళహస్తియెస్టేటుకున్ను చెందిన స్థిరచరాస్తుల విషయములలో వేటినైనను అమ్ముటకు, తనఖాపెట్టుటకు, దానముచేయుటకు, కవులు కిచ్చుటకు, యేవిధమైన యెన్‌కంబెన్సు గావించుటకు కాళహస్తిరాజాగారికి హక్కులేదు. కాళహస్తి రాజాగారిపేరుతో నిలవయున్న యేవైనా క్లెయిములు, డిక్రీలక్రింద డబ్బు, యివ్వవలసినవా రందరున్ను, యేవైనా అద్దెలు, లాభములు చెల్లించవలసినవారందరున్ను వాటిని వారుగాని, నాచే అధికారముపొందబడిన యేజంటు ఆర్. శోభనాచలపతిగారికిగాని చెల్లించవలయును. మేమువుత్రమే వాటిని తీసికొని క్రమమైన రసీదులు యిచ్చుటకు హక్కు కలిగియున్నాను. కాళహస్తిరాజాగారియొక్కయు, కాళహస్తి యెస్టేటుయొక్కయు స్థితిలో నిలవయున్న యేవైనా అద్దెలు, క్లెయిములు, డిక్రీలు, యీ నోటీసుకు వ్యతిరేకముగా యెవరైనను కాళహస్తిరాజాగారికి చెల్లించినయెడల వారి స్వంత బాధ్యతపై అవిధముగా చేయుచున్నట్లు గ్రహించవలెను.

పైన తెలిపిన విషయములకు సంబంధించిన ఉత్తరప్రత్యుత్తరములు నాతోగాని, నా అనుమతిపొందిన యేజంటుతోగాని జరుపవలెననిగూడ యిందుమూలమున తెలియపరచడమైనది.

కాళహస్తి, 27-6-1944.

ఆర్. డి. కే. వెంకటమహీపాల్,
కుమార రాజా ఆఫ్ కాళహస్తి.


ఇంత శీఘ్రంగా తేలికిస్తుందని యెప్పుడూ అనుకోలేదు

చివరకు దగ్గు మందు దొరికింది. యిది త్వరగాను, బాగుగాను గుణమిస్తుంది.

గుండె, ఊపిరితిత్తుల వ్యాధులు పోగొట్టడానికి, రాకుండ చేయటానికి టుసనాల్ వంటి, బాగాను, శీఘ్రంగాను పనిచేసేది యింకోటిలేదు.

TUSSANOL COUGH SYRUP

MARTIN & HARRIS, LTD. CALCUTTA



14-7-44 రాజా డైమండ్ ఇండస్ట్రీవారి

కామధేనుమార్కు వజ్రములు

TRADE MARK

Prompt attention to V. P. P. orders.

RANGOON
KAMADHENU MARK
CHEMICAL DIAMONDS

REGISTERED

ప్రస్తుతకాలపు సవీనసగలకు మిక్కిలి పొందికగలిగియున్నవి. మా ట్రేడ్ మార్కు సీల్‌పాకెట్లను గమనించికొనుడు. ప్రతి షరాబువ్యాపారులయిద్దను దొరకును.

రాజా డైమండ్ ఇండస్ట్రీ,

పెద్దబజారు, :: తిరుచినాపల్లి.

పార్టనర్లు: ఎం. రామస్వామి కెట్టినగర్, ఆర్. పోతిరాజు, ఆర్. గోవిందరాజులునాయుడు, ఎస్. రామకృష్ణప్పా.



లోకప్రసిద్ధిపొందిన

పి. వి. రాజన్ అండ్ కంపెనివారి

శ్రేష్ఠమైన మదరాసు సత్యం

R. S. సుగంధ పొడుకుపొడి

అన్నిటిలో సాటిలేనిది. ధర వివరములకు వ్రాయుడు.

తయారించేవారు } పి. వి. రాజన్ అండ్ కంపెనీ, అర్కోణం Arkonam, N. A. Dt.





ఆమె పెరగటానికి ఇది తోడ్పడుతుంది

పిల్లలు దాగా పెరగడానికీ, శరీర పుష్టిపం ఏర్పడడానికీ విటో ఫెరిన్ సాటిలేనిది. దీనిలో ఏ, డి విటమినులు; కొద్దిగా రాగి, మాంగనీసులు, కాల్షియము; భాస్వరము; సోడియం; పొటాషియం; మాల్టుబార్లీలు, తేనెవున్నవి. ఇవన్నీ కలిసి పిల్లలు దృఢంగా, ఆరోగ్యంగా, హాయిగా ఉండడానికి అవసరమయిన ఆహార మవుతవి. వారు ఇంపైన ఆరోగ్యాన్ని ప్రేమిస్తారు కూడా.

I·T·L

విటో ఫెరిన్

వెల్లింగ్ ఏటెంట్లు. టెస్ట్ అండ్ కో. లిమిటెడ్.

V&K 4·T6!



ఫోన్: 31449. Grams: 'Goelfriend'.

తగిన వ్యాపారమా?

సుప్రసిద్ధమయిన పురాతన సంస్థయగు

గోయెల్ బ్రదర్స్ అండ్ కో., లిమిటెడ్.

నవ్‌సారి ఛేంబర్స్, ఫోర్టు, బొంబాయి.

వారిని సంప్రదింపుడు.

రెడీ అండ్ ఫార్వర్డు: దూది, వెండి బంగారం, మిరియాలు (Black-Pepper) వగైరాల డీలర్లు.

బొంబాయివ్యాపారపు డెయిలీరిపోర్టు, వ్యాపారమరతులు లెప్పించుకొనుడు.



SUNSHINE

Glaxo

సన్‌షైన్ గ్లాక్సో

బిడ్డలను బలిష్టముగ చేయును

ఇండియాలో డిస్ట్రిబ్యూటర్లు:
హెచ్. జె. ఫాస్టర్ అండ్ కో., లిమిటెడ్,
బొంబాయి కలకత్తా మద్రాసు లాహోరు


## మదరాసు ఇండ్ల కంట్రోలు ఉత్తరువు

### అద్దెకున్నవారిని తొలగించు మరతులు

మదరాసు, జులై 12: మదరాసు ఇండ్లద్దెల కంట్రోలు ఉత్తరువు సవరణలు యీవారం గజిటులో ప్రకటించబడినవి. ఈ సవరణల ప్రకారం, ఒకయిల్లో అద్దెకున్న ఆసామిని కోర్టు ఉత్తరువు ననుసరించిగాని, లేకుండగాని యింటి యజమాని తొలగించాలంటే, కంట్రోలరు ఉత్తరువును బడయవలసి యుండును.

ఉత్తరువున రు యిదివరకున్న 7 ఎ క్లాజుకి బదులు యీదిగువ క్లాజు చేర్చబడింది.

7 ఎ. (1) ఈక్లాజులోనున్న మరతుల ప్రకారం తప్ప యింటి యజమాని యింటిలో అద్దెకున్నవానిని కోర్టు డిక్రీ అమలు జరుపుటకైనను తొలగింప వీలులేదు.

(2) అద్దెకున్నవాని తొలగింపద చినచో కంట్రోలరుకి యింటి స్వంతదారు అర్జీపెట్టుకోవాలి. కంట్రోలరు అద్దెకున్నవానికి సరియగు వ్యవధినొసంగి, సమాధానం కోరును. ఆ సమాధానం చూచి

(1) అద్దెబాకీయున్నదో, యివ్వదలచుకోలేదని, లేక

(2) ఇకముందుగూడ న్యాయమగునంత అద్దె యివ్వనని, లేక

(3) స్వంతదారుని యిష్టం లేకుండా యిల్లును అద్దెదారు వేరొకరికి అద్దెకిచ్చుటో యింకోపరికి ఉపయోగించుటో చేసెనని, లేక

(4) స్వంతదారు గత 12 నెలలలో యీవూరు నందు లేకుండా యిపుడీవూరులో వచ్చియుండుట ప్రజోపయుక్తమగు కార్యాలకు అత్యవసరమని, యింకో యిల్లు తగినదొకలేదో, కంట్రోలరు సంతృప్తిచెందినచో యిల్లు ఖాళీ చేయునని అద్దెదారునికి ఉత్తరువుచేయును. సంతృప్తిచెందకున్నచో స్వంతదారుని అర్జీ తిరస్కరించును.

కంట్రోలరు ఉత్తరువులకు అపీలులేదు. ఆ ఉత్తరువులను మదరాసు నగరంలో స్మాలు క్లాజు కోర్టు ప్రధాన జడ్జీయు, జిల్లాలలో సబుజడ్జీలు జిల్లాజడ్జీలును తమ ఉత్తరవులుగానే ఎంచి అమలజరుపుటకు తోడ్పడవలెను.

ఇంటి స్వంతదారుడు కంట్రోలరు ఉత్తరువు లేనిది ప్రాత అద్దెకానికి తప్ప యితరులకు యిల్లు తిరిగి అద్దెకివ్వరాదు.

స్వంతదారుని అర్జీ కంట్రోలరు ఒకసారి నిరాకరించినచో అద్దెకున్నవారు తరువాత ఎంతకాలమైనా ప్రాత మరతుల పైనే ఆయింట నుండవచ్చు. 7 క్లాజులో తెలిపిన మరతుల ప్రకారం మాత్రమే తొలగింపబడగలరు.

### తిరుపతి దేవస్థానం చట్టం

మదరాసు, జులై 12: తిరుపతిలో 1వ తరగతి కాలేజి స్థాపించుటకు అనుమతించు దేవస్థానం సవరణ చట్టమునకు గవర్నరు గారు అనుమతినొసంగిరి.

## స్థానిక వార్తలు

### ప్రొఫెసరరంగా

మద్రాస్, జులై 13: తంజావూరు జైలులో డిటెన్యూగా యున్న ప్రొఫెసర్ రంగాగారిని కర్ణవ్యాధిచే చికిత్సార్థం మొన్నటిదినం మద్రాసుకు తీసుకు వచ్చినారనీ, నిన్నటినుంచి స్థానిక జనరల్ ఆసుపత్రిలో వారు చికిత్స పొందుచున్నారనీ తెలియుచున్నది.

ఇతరంగా వారి ఆరోగ్యం సంతృప్తికరంగానే ఉన్నట్లు తెలియుచున్నది.

### సంపత్ కుమారాచారిగారు

తంజావూరు జైలులో డిటెన్యూగా యున్న శ్రీ సంపత్ కుమారాచారిగారున్నూ 'దంతవ్యాధి' చికిత్సార్థం మద్రాసుకు తీసుకు రాబడినారనీ వారున్నూ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుచున్నారనీ తెలియుచున్నది.

### మోతే నారాయణరావుగారు

మోతే నారాయణరావుగారు ప్రస్తుతం జనరల్ ఆసుపత్రిలో కూడి చికిత్స పొందుచున్నారని తెలియుచున్నది.

### శ్రీయుత చావలి సూర్యనారాయణగారి పెరోలు పొడిగింపు

గుంటూరు, జులై 11:—మదరాసు ప్రభుత్వమువారు అఖిలభారత కాంగ్రెసు సభ్యుడుగానున్న శ్రీయుత చావలిసూర్యనారాయణగారి పెరోలుకాలము ఈనెల 10 వ తేదీనుండి 31 వ తేదీవరకు పొడిగించారు. తర్వాత వీరిని తంజావూరు జయిలుకు పంపవలసినదిగా ప్రభుత్వమువారు కోరారు.

### ఇండో-బర్మా వ్యవహార సంబంధములు

#### కమిటీ సమావేశం

(స్వకీయవిలేఖరి)

ఢిల్లీ, జులై 11:—ఇండియాకు బర్మాకు ఉత్తరోత్తర ఎటువంటి వ్యవహారసంబంధముండవలెననే విషయమై ఆలోచించుటకు సిమ్లా సమావేశంలో నియమింపబడిన సబు కమిటీ నిన్నటివండియు ఢిల్లీలో సమావేశమై వివిధవిషయములను చర్చించుచున్నది. దూరదేశ భారతీయులగూర్చిన వ్యవహారములలో నిపుణులగు కుంజ్రూ గారు, ఠాకూర్ రజాక్ గారు (ఇద్దరు అనధికార ప్రవీణులు, యీ కమిటీ సమావేశమునకు హాజరైనారు.

### మదరాసులో హిందీ తరగతులు

ప్రాథమిక, రాష్ట్రభాషా హిందీ తరగతులు మైనూరుకాఫే ఎదురుగా పెరుమాళ్ పిళ్ళై నెం. 34 గృహంలో జులై 12 వ తేదీ నుండి ప్రతి సోమ బుధ, శుక్రవారములలో ఉ. 8 నుండి 9 వరకు, సా. 7 నుండి 8 వరకు జరుగును.

## ఇటలీయుద్ధం

లండను, జులై 12: అయిదవ సేనలోని అమెరికాసైనికులు ముందుకు నడచుచున్నారనియు ప్రస్తుతం ఈ సేనలు కాస్టిగ్లియానో పెల్లో సమీపమున నున్నవనియు బజాటికోప్రాంతాన తీవ్రపోరాటం జరుగుచున్నదనియు ప్రకటింపబడినది.

అడ్రియాటిక్ ప్రాంతాన ముసోలినిపై పడ్డ ఇటలీ సేనలు తొంత ప్రదేశాన్ని స్వాధీనపరచుకొనినట్లు ప్రకటింపబడినది.

### కాగితం కంట్రోల్ ఆర్డరు ఫలితము

'సంఘటన్' ప్రకటన నిలుపుదల

సక్కూరు, జులై 10: కాగితం కంట్రోలు ఆర్డరు ఫలితంగా స్థానిక దేశభాషా పత్రికయగు హిందూసంఘటన్ ప్రచురణను నేటితండి ఆపివేసిరి. అ. ప్రె.

### తిరువాన్‌కూరు శాసనసభ ఎన్నికలు

ట్రివాండ్రమ్, జులై 12: తిరువాన్‌కూరు శాసనసభకు జరిగిన జనరల్ ఎలెక్షనులలో మొదటిఫలితము నేటి సాయంకాలము ప్రకటింపబడెను. శ్రీమూలం సభకు జరిగిన పోటీలో 5 పార్టీకిని జెందని అభ్యర్థి స్టేట్ కాంగ్రెస్ అభ్యర్థిని గొప్ప మెజారిటీతో వోడించి విజయముగాంచెను.

అ. ప్రె.

### క్రిందితరగతి గెజెటెడు ఆఫీసర్లకు యుద్ధగిరాకీ అలవెన్సు

ఢిల్లీ, జులై 11: జూనియరు ఐ.సి.ఎస్. ఆఫీసర్లతోపాటు క్రింది తరగతి గెజెటెడ్ ఆఫీసర్లకు యుద్ధగిరాకీ అలవెన్సులను గూర్చి ఒక విన్నపము ఇండియా గవర్నమెంటుకు పంపుకోబడెను దానిగూర్చి ఇండియా గవర్నమెంటు ఆలోచించుచున్నది. ఈ విషయమై ప్రభుత్వ నిర్ణయము త్వరలోనే వెల్లడిపబడును.

### మదరాసు రేడియో

జులై 14 శుక్రవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 సి, యస్. రాజం. మ॥ 1.40; 2-30 రికార్డులు. సా॥ 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం. సా॥5-30; రా॥ 8-0 యల్. రాజారావు (వీణ) 7-10; రా॥ 10-0 యల్. దొరస్వామిరెడ్డి. సా॥ 7-45 నా క్రొత్త నవల (టి. గోపీచంద్ తెలుగుప్రసంగం) రా॥ 9-45 ప్రపంచ వ్యవహారాలు (వి. వి. సి, ప్రసారం.)

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులోవార్తలు. సా॥ 6-40 రసకరంగిణి. 7-0 యల్. దొరస్వామిరెడ్డి. 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 8-45 బాల - సీత - విభవారి గీతములు.

### మదరాసు ధరలు

మదరాసు, జులై 13:

వేరుశెనగ: (531 పౌ॥ దా॥ 1 కి ఎక్కువకాస్తా గిడ్డంగులు) క్రొత్తరకం పెసిలిపట్టు డిలివరీ 74-0-0 75-0-0 వేరుశెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌండు గంది) 1 కి చెక్కు-రకం స్టాంపులేదు ఎక్సుపెల్లర్ పేల్స్ టాక్సుతోపాటు 169/- పెంకాయనూనె 38 పౌండుగలదబ్బా 1 కి 18-8-9 కొబ్బరి కాయలు (ఏలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0; రెండో రకం కొరడాచేరి 95-0-0. 105-0-0; ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు వద్ద ఇంగ్లీషు కాండి 500 పౌండుగంది 11 వ రకం 204-0-0

చక్కెర: కాస్పూరు 46-0-9. 49-2 9

బంగారు, వెండి: వరసను 1 కి (చిల్లరధర) 51-12-0 పెట్టాబంగారు తులం 75-8-0; వీరమెండి తులము 100 కి (రేటు) 134-0-0 తులంవెండి 1 కి 1·6 0.

పేల్సుటాక్సు, ప్రత్యేకం.

### న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, జులై 12.

న్యూయార్కు ప్రత్తి: జులై 22·43/22 43 అక్టోబరు 21.88/21.89; డిసెంబరు 21·71 21·72 జనవరి 21·62/21·62 మార్చి 21·57/21·58 మే 21·40/21·41

మిడ్లింగ్ హోజరు 22-79

అక్టోబరు (గరిష్టధర) 22 00
(కనిష్టధర) 21·86

### అక్టోబరు వాయిదా ధరలు

| | |
|---|---|
| నేటి ప్రారంభం వెల | 21·86 |
| నిన్న ,, | 21 74 |
| నేటి ముగింపు వెల | 21·88 |
| నిన్న ,, | 21 69 |

### బొంబయి ధరలు

బొంబయి, జులై 13

| జులై | ప్రత్తి నిన్నసాయంత్రం | నేటిమధ్యాహ్నం |
|---|---|---|
| | --- | 404-0 |
| సెప్టెంబరు | 418-2 | 416-8 |
| వెండి హాజరు | 133-0 | 132 4 |
| పెటిల్మెంటుబట్టువాడా | 130-12 | 130-4 |
| బంగారు హాజరు | 75 0 | 75 2 |
| ,, పెటిల్మెంటుబట్టువాడా | 74-11 | 74 11 |
| సవరము | 51-8 | 51-0 |


కొలది ప్రతులుమాత్రమే కలవు. కావలసినవారు ఆర్డరులను వెంటనే పంపవలయును. ఆలసించిన అశాభంగము.

ఆంధ్ర సర్వస్వము

ఆంధ్రమహాసభాధ్యక్షులు, ఆంధ్రనాయకులు, పత్రికాధిపతులు, పండితులు, మాజీ మంత్రులు, మహారాజులు, విద్యార్థులు, వర్తకులు, ఆంధ్రప్రజ అందరూ ప్రశంసించారు.

తెలుగువెలుగు తేటతెల్లంచేసే ఉజ్వల గ్రంథ మిది.

సంపాదకులు: మాగంటి బాపినీడు ఎం. ఎల్. సి., ఎం. ఎల్. ఏ.

600 పుటలు, 400 చిత్రపటములు వెల రు 10/- పోస్టేజీకాక. వెంటనే వ్రాయండి.

విశాలాంధ్ర పబ్లిషర్స్,
నెం. 5, మోబ్రేస్ రోడ్, రాయపేట,
మదరాసు.



24-వ వారము 14—7—44 శుక్రవారం నుంచి

సెలెక్టులో

శని, ఆదివారాల్లో రోజూ 3 ఆటలు.

ఇతర దినములలో 2 ఆటలు: సా॥ 6-15, రా॥ 9-30 గంటలకు

ప్రకాశ్ వారి

రామరాజ్య

భారతదేశమున ఒక మహాచక్రవర్తియొక్క గొప్ప చరిత్ర.

ఆబాలగోపాలము తప్పక చూడవలసిన చిత్రము.



5-వ వారము

సాగర్‌లో

14—7—44 శుక్రవారము నుండి

శుక్ర, శని, ఆదివారాల్లో రోజూ 3 ఆటలు

ఇతరరోజుల్లో సాయంత్రం 6-15, రాత్రి 9-30 గంటకు

రంజిత్ వారి సంగీతమయ చిత్రము

తాన్‌సేన్

నటీనటులు:

సైగల్, ఖుర్షీద్, ముబారక్, కమలాఝటర్జి, కేసరి.

తన దివ్యగానామృతముచే ప్రకృతిని సైతము చలింపచేసిన గొప్ప భారతగాయకుని గాథ.

ఈ గంధర్వగానమును విని వీనులకు విందొనర్పుడు.

నరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, సేలం.
దక్షిణఇండియా



పి జి స్

పుగాకు బారను పొయ్యిలువాటి విడి సామానులు చాలా సరసమైనధరలకు మావద్ద దొరకును. సరకు మిక్కిలి నాణ్యముగా యుండును. కావలసినవారు వెంటనే మాకు ఆర్డర్లు యిస్తే చవలసినదిగా కోరుచున్నాము. వివరములకు యీ దిగువ అడ్రెసుకు వ్రాయవలయును.

మాన్యుఫాక్చరర్లు:
పి. గోవిందరాజు అండు సన్సు,
ఇంజనీర్సు,
గుంటూరు (S I)



ది యూనియన్ లైఫ్ అస్యూరెన్సు కం॥ లి॥

హెడ్డాఫీసు: బొంబాయి.

మా మద్రాసు బ్రాంచికి ఎస్. ఎస్. రామభద్రన్, బి.ఏ., బి.ఎల్. గారిని సెక్రటరీగా నియమించితిమని తెలియజేయుటకు సంతసించుచున్నాము. మద్రాసులఆఫీసు యిపుడు శ్రీ నిధీస్ లిమిటెడ్‌కు అనుకొనియున్న మిక్కిలి విశాలమగు స్థలమునకు అనగా మద్రాసులో 292 బైసాలదారులోనికి మార్చబడినది. (ఫోన్ నెం. 3170).

ఎల్. బి. సుబ్బన్, హెడ్డాఫీసు ఏజన్సీమేనేజరు.

మద్రాసు: మదరాసు 10-7-44.


Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No, 1 Thambu Chetty Street, G.T, Madras.

## ప్రొవిన్షియల్ టెక్స్టయిల్ కమీషనరుగారి నోటిఫికేషన్

1944 మద్రాసు బట్టలవర్తకపు కంట్రోలుఆర్డరుయొక్క షెడ్యూలులో నమోదుచేయబడిన లైసెన్సు నిబంధనలలోని 5, 6 మరతుల ననుసరించి, మద్రాసురాష్ట్రము నుండి వెలుపలికి చేనేతబట్టలను యెగుమతిచేయు యావన్మంది, దిగువ తెలిపిన ఫారములో, 1938, 1941, 1943 క్యాలెండరు సంవత్సరములకు వారి యెగుమతులను తెలియపరచుచు ఒక రిటరన్ దాఖలు చేయవలెనని మద్రాసు, ప్రొవిన్షియల్ టెక్స్టయిల్ కమీషనరుగారు యిందుమూలముగా విధించుచున్నారు.

2. ఎగుమతిదారుని వ్యాపారస్థలమునకు సంబంధించిన యేరియాయొక్క టెక్స్టయిల్ కంట్రోల్ ఆఫీసరుగారికి 1944 జులై 20 వ తేదీలోగా చేరులాగున రిటరన్ దాఖలు చేయబడవలసియున్నది.

ఎస్. వెంకటేశ్వరన్,
ప్రొవిన్షియల్ టెక్స్టయిల్ కమీషనరు.

8—7—44

### మద్రాసురాష్ట్రమునుండి యెగుమతి చేయబడిన చేనేతబట్టల వివరములు

| ఎగుమతిదారుని పేరు, చిరునామా | ఎగుమతి చేసిన సరకు పేరు | స్పెసిఫికేషను: గజాలలో యూనిట్ పొడుగు | స్పెసిఫికేషను: అంగుళాలలో యూనిట్ వెడల్పు | స్పెసిఫికేషను: నూలు నెంబరు: వడుగు | స్పెసిఫికేషను: నూలు నెంబరు: పేక | ఎగుమతి చేసిన రేవు పేరు | ఎగుమతి చేసిన రేవు పేరు | ఎగుమతి చేసిన రేవు పేరు (గమ్యస్థానము) | ఎగుమతి చేసిన మార్గము | ఎగుమతి చేసిన మొత్తము: క్యాలెండరు సంవత్సరము 1938: నెంబర్లు | 1938: గజాలు | 1941: నెంబర్లు | 1941: గజాలు | 1943: నెంబర్లు | 1943: గజాలు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | | | | 4 | 5 | 6 | 7 | 8 | | | | | | 9 |
| ఎం.లక్ష్మణఅయ్యర్ & సన్సు. 5 వెస్టు మాసీవీధి. మధుర. | దవానీస్ | 5 గజాలు | 45" | 80s | 80s | మధుర జంక్షన్ ఎస్.ఐ.ఆర్. | వాడి, బందరు | బొంబాయి | మధుర చెంగల్పట్టు అర్కోణం రాయచూరు వాడి బందరు | | | | | | | |
| | లుంగీలు | | | | | దిబో | హౌరా | బెంగాల్ (అస్సాం) | మధుర మదరాసు వాల్తేరు హౌరా | | | | | | | |
| | అంగవస్త్రములు ధోవతులు చీరలు | | | | | | | | | | | | | | | |

నోటు:—1. 6 వ కాలములో, సాధ్యమైనయెడల, కన్‌సైన్‌మెంటు డ్రేశింపబడిన గమ్యస్థానమును తెలియజేయుడు. లేనియెడల, కన్‌సైన్‌మెంటు చేయబడిన స్టేషన్ యేరాష్ట్రములో వున్నదో ఆరాష్ట్రము పేరు తెలుపవలెను.

2. 8 వ కాలములో, "నంబర్లు" అను సబ్-కాలమునందు ధోవతులు, చీరలు, దవానీలు లేక లుంగీలసంఖ్యను తెలుపవలెను.

'గజాలు' అను సబ్-కాలంలో ఎడుట సబ్-కాలములో తెలిపిన ధోవతులు, చీరలు, దవానీలు లేక లుంగీల మొత్తము గజాలను తెలుపుడు.